# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురు వారం, ఫిబ్రవరి 21, 2008
నాలుగవ సమావేశము, సంపుటము 2, నంబరు 3
సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 15.

**THURSDAY, THE 21st FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 2, NO.3**

**2PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎస్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

### గురు వారం, ఫిబ్రవరి 21, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   తెలుగును ప్రాచీన మాతృభాషగా గుర్తించడం గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. సభా కార్యక్రమము :
   తెలంగాణాపై వాయిదా తీర్మానం గురించి.

4. ప్రభుత్వ తీర్మానము :
   టి. ఆర్. ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి

5. గవర్నరు ప్రసంగంపై తీర్మానము :
   గవర్నరు ప్రసంగముపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం.

6. ప్రభుత్వ తీర్మానము :
   తెలుగును ప్రాచీన మాతృభాషగా గుర్తించడం గురించి (కొనసాగింపు).

7. అనుబంధము.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## గురు వారం తేది.21 ఫిబ్రవరి, 2008
## (అధ్యక్ష స్థానంలో మిష్టర్ ఛైర్మన్ ఉన్నారు. )

### సభాకార్యక్రమము
### తెలుగును ప్రాచీన మాతృభాషగా గురించడం గురించి

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మేము అడ్జోర్న్మెంట్ మోషన్ ఇచ్చామండీ. ఈ రోజు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం .

మిష్టర్ ఛైర్మన్: 311 వేయడం జరిగింది. అది రేపు వస్తుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఈ రోజు ప్రాధాన్యం ఏమిటంటే అంతర్జాతీయ మ్రాతృ భాషా దినోత్సవం . ఐక్య రాజ్య సమితి వారు కూడా దీనిని చేసేందుకు నిర్ణయం చేశారు. తెలుగును కూడా ప్రాచీన మాతృ భాషగా గుర్తించాలని, ఆ విధమైన నిర్ణయం చేయాలని మనం డిమాండు చే స్తున్నాము. తమిళాన్ని ఆ విధంగా చేశారు. దాని మీద మనం అసెంబ్లీలో ఒక తీర్మానం చేశాము. మన తెలుగును కూడా ప్రాచీన భాషగా గుర్తించాలని శాసన సభలో 2006 ఫిబ్రవరి 22 వ తేదీన తీర్మానం చేయడం జరిగింది.

మిష్టర్ ఛైర్మన్ : దీని గురించి 311లో డిస్కస్ చేద్దాం. వీర భద్ర రావు గారూ నారాయణ రావు గారూ, దీని మీద ఎవరికీ భేదాభిప్రాయాలు లేవు.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, దీని గురించి అందరూ ఏకాభిప్రాయం కలిగి ఉన్నాము. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి చెప్పి అక్కడి నుంచి నిర్ణయం తీసుకోవలసిన అదనుకూడా. ఎందుకంటే ఇదివరలో మనం శాసన సభలో దీని గురించి ఒక తీర్మానం ఏకగ్రీవంగా చేయడం జరిగింది. కాబట్టి ఇక్కడ ఈ శాసన మండలిలో కూడా తీర్మానం చేస్తే బాగుంటుంది. కన్నడం గురించి మైసూరు నుంచి కర్ణాటక వారు ఢిల్లీకి తమ భాషను ప్రాచీన భాషగా గుర్తించవలసిందిగా కోరడానికి వెళ్లారు. వారం రోజుల లోపు ఆ భాషను డిక్లేర్ చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి దానితో బాటు మనం కూడా మన తెలుగును ప్రాచీన భాషగా గుర్తించేలా ఇక్కడ తీర్మానం చేసి, ఢిల్లీలో నిర్ణయాన్ని చేపట్టే విధంగా ప్రయత్నం చేయాలి. ఈ రోజు శాంక్టిటీ ఉంది. ఏమిటంటే ఈ రోజు అంతర్జాతీయ మా తృభాషా దినోత్సవం కాబట్టి, మనం ఆల్ రెడీ అసెంబ్లీలో దీని గురించి రెజల్యూషన్ మూవ్ చేయడం జరిగింది. కాబట్టి ఇప్పుడు ఈ శాసన మండలిలో కూడా రెజల్యూషన్ చేసి ఆమోదించినట్లైతే చాలా గౌరవంగా వుంటుంది. ఈ నాటికీ అక్కడ కేంద్ర ప్రభుత్వం మైసూరులో ఉన్న భారతీయ భాషా సంస్థకు ఇంతవరకూ రెఫర్ చేయలేదు. కేంద్ర సాహిత్య అకాడమీకి కూడా ఇంతవరకూ రెఫర్ చేయలేదు. కన్నడ భాషను మాత్రం క్లాసికల్ భాషగా డిక్లేర్ చేయడానికి ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నారు. రాజకీయంగా కూడా ఒత్తిడి చేయవలసిన అవసరం ఉంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు దాడి వీరభద్ర రావు గారు అనుభవజ్ఞులు. మంత్రి పదవి చేసిన వారు. ఇన్ఫర్మేషన్ మినిష్టరు చేశారు. వారికి అన్ని విషయాలూ తెలుసు. ఇప్పుడు సభలో లెజిస్లేచర్ మినిష్టరు లేరు. ముఖ్యమంత్రి గారు కూడా లేరు. మాతృ భాషను ప్రాచీన భాషగా గుర్తించాలనడంపై ప్రభుత్వం ఖచ్చితంగా కట్టుబడి ఉంది. మాకు ఏమాత్రం ఈ విషయంలో రెండో ఆలోచన డిస్ప్యూట్ లేదు. ఏకాభిప్రాయమే ఉంది. అయితే దీనిని గురించి అసెంబ్లీలో ఇదివరకే తీర్మానం చేయడం జరిగింది. ఇప్పుడు ఇక్కడ ఈ శాసన మండలిలో చేయడానికి మేము వెనుకకు పోవడం లేదు. కాకపోతే ఈ రోజు ఇక్కడ ముఖ్యమంత్రి గారి రిప్లై ఉంది. లెజిస్లేచర్ మినిష్టరు గారు రోశయ్య గారు కూడా ఇక్కడకు వస్తారు. వారు కూడా ఇప్పుడు సభలో లేరు. ముఖ్యమంత్రి గారూ, , గౌరవ లెజిస్లేచర్ మంత్రి రోశయ్య గారూ వచ్చిన తర్వాత మనం మాట్లాడుదాము. అసెంబ్లీలో మూవ్ చేశాం కనుక ...It is appropriate that the concerned Minister should be present here. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చి ఢిల్లీలో ఈ విషయమై రిప్రజెంట్ చేయించే ప్రయత్నం చేద్దాము. మీ అభిప్రాయాలతో మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. కనుక ...let us not waste the time of the House. కాబట్టి దీనిపై పెద్ద డిస్కషన్ అవసరం లేదు. We will proceed with the agenda.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఛైర్మన్ గారూ, సభ జరుగుతున్నప్పటి నుంచీ ఇంతవరకూ మేము అడ్జోర్న్‌మెంట్ మోషన్సు ఇవ్వలేదు. ఎందుకంటే క్వశ్చనవర్ జరగాలన్న ఉద్దేశ్యంతో, అబ్జెక్టు చేయలేదు. దీని తాలూకు ప్రాధాన్యతను బట్టి ఈ రోజు మేం ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దీనిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరందరూ కూడా దీనికి సుముఖంగా ఉన్నారు అంటున్నారు కాబట్టి ఒక తీర్మానం ప్రతిపాదిస్తున్నాము. సుమారు 2 వేల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని కోరుతూ, అందుకు తగు విధమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి శ్రీనివాస్.: అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. ఒక విషయమండీ, మా ప్రతిపక్ష మిత్రులను, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టరు లేకుండా, ముఖ్యమంత్రి గారు లేకుండా రెజల్యూషన్ పాస్ చేయడం సబబా? ఇన్ ప్రిన్సిపల్ అగ్రీ అయ్యామని చెబుతున్నాం . వారు వచ్చిన తర్వాత ఇవ్వాళనే పాస్ చేద్దాం . దానికి ఇబ్బందేముందండీ?

మిస్టర్ ఛైర్మన్: వీరభద్ర రావు గారూ, మీరు అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది ఇక్కడ తెచ్చారు. నేను దానిని డిజలవ్ చేశాను. నేను 311 ఇస్తానని చెప్పాను. అంతకన్నా ముందు సిఎమ్ గారి రిప్లైలో వస్తుందని చెప్పాను. అందుచేత తీర్మానం చేయాలంటే, మీరు ఇలా లేచి నిలబడితే తీర్మానమా? కం విత్ ఎ నోటీసు.

(అంతరాయం )

నిన్న ఒక మంత్రి గారు అడుగుతూ ఉంటే మరో మంత్రి గారు బైపాస్ చేశారు.

(అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఒక విషయం తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. వీరభద్ర రావు గారూ తర్వాత మీరు మాట్లాడండి.

అధ్యక్షా, అడ్జోర్న్‌మెంట్ మోషన్ వారు ఇచ్చారు. మీరు డిజలవ్ చేశారు. డిజలవ్ చేసిన దానికే రెజల్యూషన్ పాస్ చేస్తామంటున్నారు. ఇదెక్కడి సాంప్రదాయం అండీ? Under the rules, a 10 days advance notice shoudl be given. ఇదెక్కడి కథ? ఎప్పుడు పడితే ఎప్పుడు లేచి రెజల్యూషన్ అంటే ఏమిటి? ఈఅదేదో వారికే ఇంట్రెస్టు ఉన్నట్లు. ప్రభుత్వానికి లేనట్టు. ప్రభుత్వం శాసన సభలో మూవ్ చేసింది. రెజల్యూషన అంటే 10 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి కదండీ? రూల్ ప్రకారం రండి.

(అంతరాయం )

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, ఆయన అసెంబ్లీలో తీర్మానం చేశాము. ఇక్కడ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు అని మంత్రి గారు అంటున్నారు. మరి తెలుగు భాషను గురించి తీర్మానం పెట్టడంపై ఎవరికి ఎందుకు అభ్యంతరం ఉండాలి? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తమ ప్రాచీన మాతృభాషను రక్షించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు..అది చాలా రీజనబుల్ అధ్యక్షా.

(తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలి అంటూ గౌరవ ప్రతి పక్ష సభ్యులంతా సభలో నిలబడి నినాదాలు చేశారు)

(అంతరాయం)

ఉ.10.10

(తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష నాయకులచే సభకు అంతరాయం)

శ్రీ పి.ఆర్.సుబ్బారెడ్డిః అధ్యక్షా, 311 క్రింద ఇచ్చాము సార్, ఈ రోజు అవకాశం ఇస్తామన్నారు.

మిస్టర్ ఛైర్మన్ః సుబ్బారెడ్డిగారు, నేను allow చేస్తానంటున్నాను కదా.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్య క్షా, నాది ఒకటే రిక్వేస్టు, ఈ రోజు 21st of February రోజు తెలుగు గౌరవం ఉండాల, తెలుగు గౌరవం కాపాడాల, ప్రాచీన హోదా మనకు కావాలి. దానికి ముఖ్యమంత్రిగారు, లెజిస్లేటీవ్ అఫేయిర్స్ మినిస్టర్ గారి సమక్షంలో రిజల్యూషన్ పాస్ చేస్తే, కౌన్సిల్‌లో వారికి సంబంధంలేకుండా రిజల్యూషన్ పాస్ చేయడం కరెక్ట్ కాదది. ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్ట్ చేసిన తరువాత మళ్లీ కొడవెందుకండి. తీర్మానం వద్దని ఎవరన్నా అన్నారా?

(అంతరాయం)

ఇప్పుడూ మీరు ఒక అంశాన్ని లేవనెత్తారు. ఇన్ ప్రిన్సిపుల్ గవర్నమెంట్ దానిని అంగీకరించింది. అంగీకరించడమే కాదు Government is very much for that దయచేసి వినండి మీరు.

(అంతరాయం)

రఘునాథరెడ్డి గారు నేనొక విషయాన్ని చెపుతున్నాను వినండి. ఒక అంశం మీద గవర్నమెంట్ ఇంత పోజిటీవ్‌గా స్పందించిన తరువాత, మేము చెప్పింది ఇప్పుడే జరగాలే, ~~ఈ~~ సెకండ్‌లోనే జరగాలి. ముఖ్యమంత్రిగారు అవసరం లేదు, లెజిస్లేటీవ్ అఫేయిర్స్ మినిష్టర్ అవసరం లేదు, అంటే అది పద్దతా అండి, That is not right, yes this Government is committed to that.

తెలుగు భాషకు ప్రాచీన భాషా హోదా తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రధాన మంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి రిఫర్ చేశారు. ఆసెంబ్లీలో మేము రిజల్యూషన్ పాస్ చేసినాము. ఇక్కడ కూడా ఖచ్చితంగా చేస్తాము. మన భాషా గౌరవాన్ని మనం దిగజార్చుకోకుండా, ముఖ్యమంత్రిగారి సమక్షంలో, వారు గాని లెజిస్లేచర్ అఫేయిర్ మినిష్టర్‌గారు గాని, ఇక్కడ లెజిస్లేచర్ అఫేయిర్ మినిష్టర్‌గారు (లీడర్ ఆఫ్ ద హౌస్) లేరు గనుక. వారి సమక్షంలో, మీరు డిక్టేట్ చేయాల్సిన అవసరం లేదు. సాంప్రదాయాలు ఏరకంగా ఉంటాయి, హౌస్ ఏరకంగా నడవాలనేది రూల్స్ ఉన్నాయి, పద్దతులున్నాయి. ఆ పద్దతి ప్రకారం కచ్చితంగా చేస్తాము. Therefore, kindly go on to the business. I request the Hon'ble members to kindly co.operate.

MR. CHAIRMAN: The Question hour, Mr.Durgesh Prasad.

(తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష నాయకులచే సభకు అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మేము ఇంత సీరియస్‌గా తీసుకోవడానికి కారణమేమిటంటే గతములో.

MR. CHAIRMAN: Don’t wast time, that why I am telling.

శ్రీ దాడి వీరభద్రరావు: కూర్చోమంటే కూర్చుంటానండి.

మిష్టర్ ఛైర్మన్: కూర్చోకపోతే చేసేది ఏముంది మరి?

(తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష నాయకులచే సభకు అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: డిస్కషన్ పెట్టి అలో చేయాలి కదా. వారు తీర్మానం చేస్తామన్నారు కదా. Government is agreed for a resolution. Then what more do you want? చెప్పండి, రిపీట్ చేయవద్దు.

శ్రీ దాడి వీరభద్రరావు: మేము మాట్లాడకుండా మీరు అలా మాట్లాడితే మేము ఎలా మాట్లాడాలి.

మిష్టర్ ఛైర్మన్: మాట్లాడండి గాని, రిపీట్ చేయవద్దు.

శ్రీ దాడి వీరభద్రరావు: ఎవరు రిపీట్ చేస్తున్నారండి.

MR. CHAIRMAN : Government is agreed for a resolution. What is that you want to now?

శ్రీ దాడి వీరభద్రరావు: అంటే నన్ను మాట్లాడనివ్వరా మీరు.

MR. CHAIRMAN: What is your suggestion?

శ్రీ దాడి వీరభద్రరావు: అదే చెపుతున్నాను కదండి. ప్రతిదానికి మీరు డైరెక్షన్స్ ఇస్తే ఎలాగండి?

మిష్టర్ ఛైర్మన్: చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారు సలహా ఇవ్వక్కర లేదు స్పీకర్ గారికి. ఛైర్మన్‌గారు సమర్థులు వారికి మంత్రిగారు సలహాలివ్వాల్సిన అవసరం లేదు. ఛైర్మన్‌గారు అంత వీక్ పర్సన్ ఏమి కాదు.

(అంతరాయం)

అధ్యక్షా, తమిళ్‌కి క్లాసికల్ ల్యాంగ్వేజ్ స్టేటస్ ఇచ్చినప్పుడు వెయ్యి సంవత్సరాలు ఉంటే చాలు అనే నిబంధన ఉండేది, తరువాత రాజకీయ వత్తిడి తీసుకొని వచ్చి మరోక భాషకి ఈ స్టేటస్ ఇవ్వకూడదనే ఉద్దేశంతో.....(మైక్ కట్టయినది)

మిష్టర్ ఛైర్మన్: నేను ఎందుకు వద్దాన్నానంటే, మీరు చెప్పిన మినిట్స్ వాళ్లు చెప్పారు. మినట్స్ పైన ఎవరికి difference of opinion లేదు. పాయింట్ ఏమిటంటే, మీరు రిజల్యూషన్‌కు నోటీసు ఇస్తే, I will allow. Leader of the House రాగానే టేకప్ చేస్తామన్నారు. మీరు రిజల్యూషన్ ఇవ్వాలంటే, కనీసం నాకు under the rules, you have to give me notice. చెప్పండి దీంట్లో న్యాయం చెప్పండి మీరు.

శ్రీ దాడి వీరభద్రరావు: అడ్జెర్న్‌మెంట్ మోషన్ ........(మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ ఛైర్మన్: You kindly let me know. దాని మీద మీకేమైనా ఇబ్బంది ఉందా? రిజల్యూషన్ వద్దంటారా మీరు?

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, రిజల్యూషన్ కావాలనే మేము అడిగాము. వాళ్లు 1700 చేశారు, ఇప్పుడు 2000 చేస్తున్నారు. 2000 ఉంటేగాని లాభంలేదని డి.యం.కే వాళ్లు ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొనివచ్చి, వాళ్లు నిర్ణయం తీసుకుంటున్నారు. కేవలం తెలుగుకి ఈ స్టేటస్ రాకుండా చేయడం కోసమే వాళ్లు చేస్తున్నారు. కాబట్టి, కేంద్రం పై వత్తిడి తీసుకురావడానికి ఈ తీర్మానం ఉపయోగపడుతుంది. కాబట్టి, ఇవాళ్ల పరిస్థితిని బట్టి మొదటిగా ప్రభుత్వమే ముందుకు రావాలి. ముందుగా ప్రభుత్వమే ముందుకు వచ్చి ఆఫర్ చేసి, మేము తీర్మానం ప్రతిపాదిస్తున్నాం అంటే చాలా బాగుండేది. వాళ్లు అనలేదు కాబట్టి ఇవాళ్ల అడ్జెర్న్‌మెంట్ మోషన్ తీసుకురావలసి వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్: ఇప్పుడు అగ్రీ అయ్యారు కదా, తెస్తమని అది చాలు.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, this is my last appeal, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, మంత్రులు ఛైర్మన్ గారికి సూచనలివ్వవద్దని అన్నారు చాలా సంతోషం. He is a learned Chairman with rich experience. అయితే, ఛైర్మన్ గారు ఇచ్చిన ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. గనుక దానిని కూడా గుర్తించాల్సిన అవసరం ప్రతి సభ్యుని పై ఉంది. వారేదో చెపుతున్నారు. దానికి భిన్నంగా ఎవరికీ ఆలోచన లేదు.

ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత మీరుచెప్పే పాయింట్స్ కంటే స్ట్రాంగ్‌గా చెప్పవచ్చు ఆయన. ఇప్పుడు మీకు, ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు లేకుండా, మైనస్ ముఖ్యమంత్రి రిజల్యూషన్ పాస్ చేయాలని ఉద్దేశమా? మేము అనేది ఏమిటంటే, ఇప్పుడు ప్రభుత్వం యొక్క ఉద్దేశం ఏమిటంటే. ఈ రోజు డెఫినెట్‌గా ఒక ఇంపార్టెంట్ రోజు. Today is also an appropriate day. గనుక ఛీఫ్ మినిస్టర్ గారు వారు ఎలాగూ ఈ హౌస్‌లోకి రావలసి ఉంది. వారు జవాబు ఇవ్వవలసి వుంది. వారు వచ్చినప్పుడు, దాంట్లో భాగంగా వారి సమక్షంలో మనం రిజల్యూషన్ మూవ్ చేసి పాస్ చేస్తే, బాగుంటుంది. ఏవరో దానికి వ్యతిరేకంగా ఉన్నట్లు, ఛీఫ్ మినిస్టర్ గారి ప్రజన్స్‌తో రిజల్యూషన్ పాస్ చేస్తే, ఇంకా గట్టిగా వుంటది, బాగుంటదనే మాట మేము చెపుతా వున్నాము అంతే, దాంట్లో డిస్పూట్ ఎందుకండి?

(తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష నాయకులచే సభకు అంతరాయం)

MR. CHAIRMAN: If you don't want a resolution this. టైం వేస్ట్ చేసి హౌస్ జరగకుండా చేయడం మీ కార్యక్రమం అయితే చెప్పండి. మీ అజెండా అదైతే, I don’t agree.

(తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, కౌన్సిల్లో తీర్మానం చేయాలని ప్రతిపక్ష నాయకులచే సభకు అంతరాయం)

ఉ.10.20

( తెలుగును ప్రాచీన భాషగా ప్రకటించాలి. కౌన్సిల్‌లో తీర్మానం చేయాలి అని తెలుగు దేశం సభ్యులు నినాదాలు చేశారు .)

మిస్టర్ ఛైర్మన్:- మీ షౌటింగ్ వల్ల కాదు మీ ఉద్దేశ్యాలు వేరే ఉన్నాయి, అవి బయటకు వస్తాయి . చెప్పేది ఏముంది మళ్లీ మీరు కూడా మాట్లాడటమేమిటి? దీనితో తెలియని బయట ప్రజలు కూడా తెలుసుకుంటారు. అందుకే I am not allowing anybody. please take your seats.

శ్రీ దాడి వీరభద్రరావు:-తెలుసుకుంటారు ఎంత కష్టపడిపోయారో తెలుసుకుంటారు . మూడు సంవత్సరాలు అయింది సమ్మె డిక్లేర్ చేసి, ఈ నాటి వరకూ ఏమీ చేయలేకపోయారు .

(టి. డి. పి సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: - తెలుగు భాషను గురించి ఇంతవరకు నోటీసు ఇవ్వలేదు తీర్మానం చేయడానికి.

శ్రీ దాడి వీరభద్రరావు:-నోటీస్ ఇచ్చాము, adjournment motion లో చాలా స్పష్టంగా ఇచ్చాము .

మిస్టర్ ఛైర్మన్:- ఇంత వరకు మూడు సభలు అయ్యాయి, మూడు సమావేశాలు చేసుకున్నాము, ఇన్ని క్వశ్చన్స్ వేశాము, ఇంత వరకు దాని గురించి లేదు ఈ రోజు అర్జెంటెందుకు? నేను అనేది ఏమిటంటే ఇంతకు ముందు తీర్మానం కింద నోటీస్ ఇవ్వమని అంటున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావు:-క్రిందటి పర్యాయము గవర్నర్ గారి ప్రసంగం మాట్లాడేటప్పుడు కూడా ఇలాగే అయ్యింది.

మిస్టర్ ఛైర్మన్ :- మన సమావేశం 11, 12 తేదీలలో మొదలైంది . అప్పటి నుంచి ఇంత వరకు తీర్మానం పాస్ చేయాలనేటటువంటి నోటీస్ నా ముందుకు గానీ ఆఫీస్‌కు గానీ రాలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు:- గవర్నమెంట్ ఇవ్వొచ్చు గదండీ, we are not responsible, వాళ్లు ఫెయిల్ అయ్యారు కాబట్టి మేం అడిగాము .

(టి. డి. పి సభ్యులు తెలుగును ప్రాచీన భాషగా ప్రకటించాలని దానిని కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని నినాదాలు చేశారు.)

శ్రీ సింగం బసవ పున్నయ్య:- హౌస్‌ను కాపాడటానికి ఒక మెథడ్ వుంది కావాలంటే రెండు నిముషాలు ఇవ్వండి నేను చెబుతాను . ప్రజాస్వామ్యంలో గుండెకాయలాంటిది ఈ హౌస్. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ఇక్కడ సభ బాగా జరగాలి. గుండె ఆగిపోయిందంటే మనిషి చచ్చిపోతాడు, ప్రజాస్వామ్యం చచ్చిపోతుంది. అలాంటి పరిస్థితులలో మరి ఇక్కడ గుండెకాయ ఆపడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి వీళ్ల ప్రవర్తనను అడ్డుకోవడానికి ఒక చిన్న మెదడు ఉంది, ఆ మెదడు ఏమిటంటే ప్రొటెస్టు పెట్టొచ్చు.

(టి. డి . పి సభ్యుల నుంచి అంతరాయం)

MR.CHAIRMAN: The House is adjourned for 10 minutes
(The House was adjourned for 10 Minutes at 10-25 A.M.)

ఉ.10.50

(సభ టీ విరామానంతరం ఉదయం 10.50 గంటలకు తిరిగి సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).

MR. CHAIRMAN: Question Hour.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య, ఆర్థిక శాఖా మంత్రి : అధ్యక్షా, గౌరవ సభ్యులు, మిత్రులు చేస్తున్నటువంటి డిమాండుతో నాకు తెలిసినంతవరకు ఈ సభలో ఎవరికి అభిప్రాయభేదాలు లేవు. ముఖ్యంగా ప్రభుత్వ పక్షం వైపు నుంచి. తెలుగును ప్రాచీన బాషగా గుర్తించాలని, ఈ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది. ముఖ్యమంత్రి గారు ఇదివరలోనే కేంద్ర ప్రభుత్వములో ఈ సంబంధితమైన వ్యవహారాలు చూసే అంబికా సోని గారిని కలిసి చెప్పడం జరిగింది. వారు సుముఖత వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యులు కూడా వెళ్లి కలవడం జరిగింది. దాని తర్వాత వారు కొన్ని కొర్రిస్ వేసి పంపించాక అవి అన్ని కూడా, ఒక్క కొర్రిని కూడా వదలిపెట్టకుండా అన్నిటికి రిప్లైస్ వ్రాశారు. వ్రాసి ఇటీవలె ముఖ్యమంత్రి గారు అంబికాసోని గారిని కలిశారు. ఇటీవలే దీనిని వారు అందరికి కూడా కావాలి. దీంట్లో మాకు ఎవ్వరికి అభిప్రాయభేదాలు లేవు. మీరు తెలుగును ప్రాచీన బాషగా గుర్తించాలి అని కావల్సిన సమాచారం ఇచ్చి వత్తిడి తెస్తున్నారు. కనుక దీనిపై తీర్మానం కావాలి అని అంటే ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం లేదు. ఒక్కటే పాయింట్ ఏమిటంటే ఇది వరలో శాసన సభ తీర్మానం చేసింది. అంటే ఆరోజుల్లో వుండేడిది ఒక్కటే సభ. ఆ సభ చేసింది. ఆ సభ చేసినటువంటి తీర్మానాన్నే మరల మనం కూడా చేద్దామంటే కూడా మేమేమి మాటకు అడ్డం కావడం కాని, పట్టింపుకు పోము. రేపు ఆ తీర్మానం తీసుకుని ప్రభుత్వమే ప్రవేశపెడుతుంది. మాకేమి అభ్యంతరం లేదు. దయచేసి మేము కోరేదేంటంటే కార్యక్రమాలు నడుపుకోవడానికి సహకరించండి. మాట పట్టుదలకు వద్దు. మేము అడిగాం . ఇప్పుడే కావాలి అనేది, నిజంగా తెలుగు బాషను మనం గౌరవం చేసినట్టు కాదు. మనలో బయటికి ఏమేమి మెసెజ్ పోతుంది దయచేసి చెప్పండి మీరు కావాలని అడిగినట్టు, కొందరు మేము

అనుకోండి. ఇంకొకరు అనుకోండి. కొందరు వద్దంటునట్టు, ఒక, అసలు ఇక్కడలేనటువంటి వాతావరణాన్ని బయటకు పంపుతున్నాం. దయచేసి నేను మీకు వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. గవర్నమెంటు ఇక్కడ వున్నటువంటి ఏ పార్టి కంటే కూడా తక్కువ లేదు కమిట్‌మెంటులో. తెలుగున ప్రాచీన బాషగా చేయడానికి పార్లమెంటు సభ్యులు, not only belonging to Congress Party, మిగిలిన పార్టి సభ్యులు కూడా వున్నారు. వారు ప్రయత్నం చేస్తున్నారు. మీరు ప్రయత్నం చేస్తున్నారు. మేము అంతకంటే గట్టిగా ప్రయత్నం చేస్తున్నాం . ఈ ప్రయత్నాన్ని మనం ఏకంగా వుండి సాధించుకోవడానికి మనగౌరవాన్ని మనం కాపాడుకోవడానికి ప్రయత్నం చేద్దాం . దీంట్లో అభిప్రాయ భేదాలు వున్నాయనేటటువంటి బావన ఏ ఒక్కరికి కల్గడం మనకు నష్టదాయకం . దయచేసి ఆలోచించండి. అలాంటిది వద్దు. ఇప్పుడు బిజినెస్ కానివ్వండి, రేపు ప్రభుత్వమే ఛైర్మన్ గారి పర్మిషన్ తీసుకుని తీర్మానాన్ని ప్రవేశపెడుతుంది.

శ్రీ దాడి వీరభద్రారావు : సార్, ఇవాళ అంతర్జాతీయ మాతృ బాషా దినోత్సవం అన్నటువంటి ఉద్దేశంతో, ఇవాళ ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తుందని ఆశించాం . ఎందుచేతనంటే మాకు వున్నటువంటి ఆందోళన ఏమంటే, అంబికాసోని గారుక్రిందటి సంవత్సరమే రాజ్యసభలో మాట్లాడుతూ నిబందనలను మార్చేటటువంటి ప్రసక్తే లేదని హామి ఇచ్చారు. ఇచ్చిన తరువాత అంతవరకు వె య్యి సంవత్సరాలు వుంటే చాలు, ప్రాచీన బాషగా డిక్లెర్ చేయడానికి అన్నటువంటి నిబంధనలను మళ్లీ మార్చి 1500 సంవత్సారాలు వుండాలని చేశారు. తమిళనాడులోని డి.యం .కె . వారి ఒత్తిడితో వాళ్లు 2000 సంవత్సరాలు చేయాలని డిమండ్ చేస్తున్నారు. 2000 సంవత్సరాలు చేయడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి వారి దురుద్దేశం చాలా స్పష్ట మవుతుంది తెలుగు బాషకు అన్యాయం చేద్దామనే ఉద్దేశం చాలా స్పష్టంగా కనబడుతుందన్నటువంటి ఆందోళన మాలో వుంది. మాలో వుంది అంటే ఇక్కడ వున్నటువంటి సాహితి సంస్థలు వీటన్నింటితో కూడా చర్చలు జరిపాం . ఈ స్థానికంగా వున్నటువంటి, బాషా సంబంధమైనటువంటి అనేక సంఘాలన్ని వారంత కూడా చెప్పారు. వారితో సమావేశం ఏర్పాటు చేశాం . వారంత ఇదే ఆందోళన వ్యక్తపరిచారు కాబట్టి, దాని మీద ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలన్నటువంటి బావము అన్ని సంఘాలల్లోనూ కూడా సాహితి సంఘాల్లో రావడం జరిగింది. దాని మీద శాసన సభలో గతంలో మీరు తీర్మానం పాస్ చేశారు. అదే విధంగా ఇది పెద్దల సభ అన్నారు. శాసన మండలి అయితే నేమి దీనికి ఒక గౌరవం వుంటుంది. ఇక్కడ కూడా తీర్మానం చేస్తే బాగుంటుంది. ఈ తీర్మానానికి విలువ వుంటుంది అనేటటువంటి ఉద్దేశంతో మేము చాలా సూపరుగా ఈ తీర్మానం చేస్తే బాగుంటుందని అడ్‌జార్న్‌మెంట్ మొషన్ ఇవ్వడం జరిగింది.

మిష్టర్ ఛైర్మన్ : అడ్జార్న్‌మెంట్ మొషన్ వద్దనాను, తీర్మానానికి గవర్నమెంటు రెడిగా వుందని అన్నాను.

శ్రీ దాడి వీరభద్రారావు: అదే సార్, మీ గురించి నేను మాట్లాడడం లేదు. గవర్నమెంటు గురించి మాట్లాడుతున్నాను. అందుచేత వారు అన్నారు. మేము రిక్వెస్టు చేసేదేమంటే ఇవాళ కాబట్టి sanctityని పెట్టి ఇవాళ మీరు దీనిని వ్యతిరేకించడం లేదు కాబట్టి ఒక తీర్మానం ఒక సింగల్ లైన్ తీర్మానం, దీన్ని, తెలుగును ప్రాచీన బాషగా, క్లాసికల్ లాంగ్వేజిగా దీనిని ఆమోదించాల్సిందిగా కేంద్ర

ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని పెడితే గౌరవంగా వుంటుంది. ఈ రోజు చేసినదానికి వున్నటువంటి గౌరవం రేపు చేస్తే వుండేటటువంటి పరిస్థితి వుండదు, కాబట్టి మీరే చాలా ఉదారంగా ముందుకు వచ్చి, ఈ తీర్మానాన్ని మీరే ప్రతిపాదించండి.

ఉ. 11.00

ప్రతిపాదించి, మిగిలిన కార్యక్రమానికి వెళ్లవలసిందిగా ఛైర్మన్ గారి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ఏదో నామినల్‌గా ఈవేళ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కాబట్టి ఆ సందర్భాన్ని పురస్కరించుకుని మాత్రమే ఏదో తీర్మానం చేయడంతో మేము తృప్తి పడటం లేదు. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించేటంత వరకూ మా పోరాటం కొనసాగుతుంది. మేము కొనసాగిస్తాం. ఢిల్లీలో ప్రభుత్వానికి నచ్చచెప్పేదానికి ముఖ్య మంత్రి గారు స్వయంగా ప్రయత్నిస్తున్న విషయం మరచిపోకండి. పట్టుదల కాదు. కార్యక్రమాలు ఇట్లా జరగకుండా విఘాతం కలుగుతుంటే బయట ఏమనుకుంటారో ఆలోచించండి. మంచి మెసేజ్‌ని బయటకు పంపలేకపోతున్నాం. కొంచెం ఓపిక పట్టండి. మేము గతంలో తీర్మానం చేసి వున్నాం లొయర్ హౌసులో . ఆనాడు ఈ సభ లేదు. ఆ తీర్మానం కాపీని తీసుకుని ఛైర్మన్ గారి పర్మిషన్ తీసు కుని at the earliest, Question hour కాగానే మీరు అనుమతిస్తే వెంటనే ప్రభుత్వమే, తీర్మానం ప్రతిపాదిస్తుంది. ఈ వేళ ఆ అంశం లేవనెత్తారు. ఆ గౌరవం మీకు దక్కుతుంది. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడానికి వీరభద్రరావు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ వారు గట్టిగా కౌన్సిల్ లో ప్రయత్నం చేశారని బయటకు వెడుతుంది. అంతకంటే ఏం కావాలి? రేపు తీర్మానం ప్రవేశపెట్టే టప్పుడు నిన్నటి రోజున తెలుగుదేశం పక్ష నాయకులు కోరిన కోరిక మేరకు ప్రభుత్వం ఆలోచన చేసి, ఈ తీర్మానం ప్రవేశ పెట్టింది అని కూడా చెప్తాం. మాకేమీ రిజర్వేషన్సు లేవు. దయచేసి మనం కార్యక్ర మాలను సాఫీగా జరుపుకుందాం. పట్టుదలకు వెడితే మనలో మనకు అభిప్రాయ భేదాలు ఉన్నాయనే సంకేతాలు బజారులో వినిపించే వరకు వెడుతుంది. మీరిపుడు ఇదే కావాలి, రెండో బిజినెస్ వద్దంటారు. మిగతావారు కూడా సుముఖంగా ఉండాలి కదా. రేపు చేస్తామంటే ఈ వేళ్టికి రేపటికి తేడా ఏమిటి?

( శ్రీ బి. నారాయణ రావు నుంచి అంతరాయం)

నారాయణ రావు గారూ, నేను పాత కథలోకి వెడితే రెచ్చగొట్టినట్లవుతుంది. అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం కనుక వీరభద్రరావు గారు దానిని లేవనెత్తారు. వారికి ధన్యవాదాలు తెలియజే స్తున్నాను. రేపు మాకు ఆలోచన లేకపోయినా మీరు కలిగించారని చెబుతాను. అంతకన్నా ఏం కావాలి? దయచేసి వీరభద్రరావు గారు ఆలోచించండి. నేనొకటే కోరుతున్నాను. ప్రాచీనభాషగా తెలు గును గుర్తించే విషయంలో మనకి అభిప్రాయ భేదాలు ఉన్నాయని బయటకు సంకేతం వెడితే అది అనర్థదాయకం. అది మంచిది కాదు. యునైటెడ్‌గా అందరం irrespective of parties ఒకటిగా ఉన్నామని మెసేజ్ పంపిద్దాం. ఇప్పుడే కావాలి అనడం ధర్మం కాదు. ఈవేళ అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం అని మీకు ఈవేళే తెలియడం కాదు కదా! నిన్నో మొన్నో ఒక నోటీసు ఇచ్చుంటే మాట్లాడేవాళ్లం కదా! ఈ రోజు ప్రాధాన్యత ఉందని నిన్నో, మొన్నో చెప్పి వుంటే, ఆ తీర్మానాన్ని లాంఛ

నంగా ఈ రోజే పెట్టేవాళ్లం. సక్సెస్ మీదే అయ్యేది. ఇందులో ప్రతిష్ఠ ఏదైనా వస్తే మేం పంచుకోవాలను కోవట్లేదు. మేము సభ నడవాలని కోరుకుంటున్నాం. ఈ ఉన్నతమైన Upper House ను దయ చేసి ప్రజల దృష్టిలో చులకన చేయవద్దని అపీల్ చేస్తున్నాం. Please co-operate. రేపు మోషన్ మూవ్ చేద్దాం. ఏకగ్రీవంగా చేద్దాం. దాని వల్ల హుందాగా వుంటుంది. దయచేసి గుర్తించండి అని మనవి చేస్తున్నాను.

(తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలి, కౌన్సిల్‌లో తీర్మానం చేయాలి – అంటూ తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు నినాదాలు ఇవ్వసాగేరు.)

MR.CHAIRMAN: Don't belittle the issue and the House. Take your seats.

శ్రీ కె. రోశయ్య : తెలుగును ప్రాచీన భాషగా గుర్తించడంలో ప్రభుత్వం ఏ మాత్రం తక్కువ చేయడం లేదని చెప్పాను. శాసన సభలో స్వయంగా ముఖ్యమంత్రి గారే తీర్మానం ప్రవేశపెట్టారు. దాని మీద అనేక మంది మాట్లాడటం జరిగింది. ఆ తీర్మానం కాపీని రేపు నేను పెడతానని అంటున్నాను. కాదు, ఇప్పుడే కావాలి అంటూ, సభను డిస్టర్బ్ చేసే ప్రయత్నం చేస్తే, గవర్నమెంటుకి వేరే గత్యంతరం లేదు. సభ నడవాలి. సభ నడవాలనుకునేవాళ్లు ఎవరో వద్దనుకునేవాళ్లు ఎవరో ఒపీనియన్ తీసుకోండి అధ్యక్షా.

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు వస్తే తీర్మానం పెడతారని శ్రీనివాస్ గారు చెప్పారు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, నేను చాలా క్లారిటీతో చెప్పాను. తీర్మానానికి అందరూ అంగీక రిస్తారు, ఎవరూ వ్యతిరేకించరని. అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి గారే మూవ్ చేశారు. ప్రధాన మంత్రి గారికి, అంబికా సోని గారికి రిప్రజెంట్ చేశారు. అది కొనసాగుతూనే ఉంది. ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి గారు, లెజిస్లేటివ్ మినిస్టర్ గారు లేకుండా తీర్మానం ప్రతిపాదన సబబు కాదు, వారుండాలి అన్నాను. అబద్ధం చెప్పడం లేదు. అంత పర్టిక్యులర్‌గా వుంటే ముఖ్య మంత్రి గారికి చెప్పి, ఈ రోజే పాస్ చేయిద్దాము మాకు అభ్యంతరం లేదు అనే మాట చెప్పాను. రోశయ్య గారనేది, ఇక్కడా అక్కడా రిజల్యూషన్ ఎందుకు? అక్కడ ఏ రిజల్యూషన్ పాస్ చేశామో దాని కాపీ తెప్పించి రేపు మోర్నింగ్ పెడదాము అన్నారు. అంతే తప్ప నేను అనలేదన్న మాట అనడం లేదు. విషయం ఏమిటంటే వీరభద్రరావు గారు అన్నట్టు నాకు నామమాత్రంగా ఒక సెంటెన్సు రిజల్యూషన్ కంటే ఏ రకంగా తెలుగుకు ప్రాచీన భాష హోదాకు substantiate చేశామో ఆ సేమ్ తీర్మానాన్ని ఇక్కడ మూవ్ చేద్దాం అంటున్నారు. Let there be uniformity. అది తెప్పించుకోవాలి కదా. దయచేసి డిక్టేట్ చేయకండి. 9 సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నపుడు మీరేం చేశారు?

ఉ. 11.10

(అంతరాయం)

మేము అన్ని పార్టీల వారిని తీసుకువెళ్లి ప్రయత్నం చేశాము. మీరు అనవసరంగా మాట్లడ కండి.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : నాలుగు సంవత్సరాల్లోనే తమిళనాడు వారు సాధించారు.

శ్రీ కె. రోశయ్య : వీర భద్రరావు గారు మన సమయాన్ని మనం వృధా చేసుకోవద్దు. మేము ఒకటి అంటే, మీరు ఒకటి అంటే సమయం వృధా అవుతుంది. ప్రతి నిమిషం కూడా విలువైంది. మాకు గంటన్నర సమయం ఇవ్వండి. అసెంబ్లీ నుండి తీర్మానం తెప్పించి before the end of the session ఈ రోజే తీర్మానం ప్రవేశ పెడతాము. ఇప్పుడు బిజినెస్ కానీయండి.

MR. CHAIRMAN : Now questions hour.

శ్రీ కె. రోశయ్య : ఈ రోజు ఈ ఉదయం పూట సమావేశం వాయిదాపడే లోపు తీర్మానాన్ని తీసుకు వచ్చి పెడతాను.

MR. CHAIRMAN : All the questions are deemed to have been answered.

(అనుబంధము)

Now reply by the Chief Minister on Motion of Thanks to Governor's Address.

(అంతరాయం)

**సభాకార్యక్రమం**

**తెలంగాణపై వాయిదా తీర్మానం గురించి**

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

MR. CHAIRMAN : Your adjournment motion was disallowed. You cannot bring the same motion in the House. Can I go against the procedure? I am not taking up. I am not allowing.

శ్రీ కె. దిలీప్ కుమార్ : క్వశ్చన్ అవర్ అయిన తరువాత మీరు రైజ్ చేయడానికి అవకాశం ఇస్తానని అన్నారు. మొన్న కూడా పట్టు పడితే క్వశ్చన్ అవర్ వరకు ఆగండని మీరే చెప్పారు.

MR. CHAIRMAN : Your adjournment motion ఒక సారి అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ అలౌ అయిన తరువాత, You cannot bring the same motion in the house. మీరు చదువుకొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్స్ ద్వారా సభకు ఎంపిక కాబడ్డారు.

( టి.ఆర్.ఎస్. సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు.)

ప్రభుత్వ తీర్మానం

టి .ఆర్. ఎస్. సభ్యుల సస్పెన్షన్ గురించి

MR.ROSAIAH : Sir, I beg to move :

"That Under Sub-Rule 2 of Rule 308 of Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following members are deemed be suspended from the service of the house for two days namely;
Mr. Kapilavai Dileep Kumar
Mr. Rahaman
Mr. Satyanarayana"

MR. CHAIRMAN: Motion moved. The question is :

"That Under Sub-Rule 2 of Rule 308 of Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following members be suspended from the service of the house for two days namely".

Mr. Kapilavai Dileep Kumar
'Mr. H.A.Rahman
Mr. R.Satyanarayana

(Pause)

The motion was adopted and the members were suspended from the service of the house for two days.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మా మిత్రులను రెండవ పర్యాయం కూడా బయటకు పంపించాల్సి రావడం బాధాకరం. సభను నడుపుకోడానికి పభుత్వ కార్యకలాపాలకు అడ్డు తగులుతుంటే తప్పనిసరిగా చేయాల్సి వచ్చింది.

గవర్నరు ప్రసంగం పై తీర్మానం

గవర్నరు ప్రసంగముపై చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్.డి. తివారి గారు ఉభయసభలను ఉద్దేశించి ఈ నెల 11వ తేదీన ప్రసంగించారు. ఆయన తన ప్రభుత్వం గురించి, ఆయన ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఈ రాష్ట్రాన్ని ప్రగతి

పథంలోకి తీసుకు వెళ్లే దిశలో ఏ విధమైన కార్యక్రమాలు చేసింది, ఈ ప్రభుత్వం చేపట్టిన వివిధ పనుల వల్ల రాష్ట్రం ఏ విధంగా ప్రగతి పథంలో వెళుతోంది.

ఉ.11.20

అధ్యక్షా, ఎప్పుడైనా ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా దానికి సంబంధించిన స్థూల సంపద గానీ, స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్టు లేక పోతే దేశానికి సంబంధించిన విషయం అయితే, గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు అనండి. దేశానికో, రాష్ట్రానికో సంబంధించిన స్థూల ఉత్పత్తి రెండంకెల సంఖ్యలో పెరిగితే అది చాలా గొప్పగా ఉంటుంది. ఆ దేశంలో సంపద అంత గొప్పగా పెరుగుతూ ఉంటే ప్రతి ఒక్కరూ కూడా సంతోష పడవలసిన అవసరం ఉంది. నిజంగా అధ్యక్షా, జపాన్, చైనా, కొరియా లాంటి దేశాలు ఈ విధంగా రెండంకెల పెరుగుదల పది శాతం పైగా , పన్నెండు శాతం పైగా గా గత రెండు దశాబ్దాలుగా పెరుగుతున్నాయి కాబట్టి ఈ రోజు దేశంలో దారిద్ర్యం అన్నది కనపడకుండా పోతోంది. దేశానికి గానీ, రాష్ట్రానికి గానీ సుందర స్వప్నంగా కనపడుతోంది. ఆ విధంగా మంచిదే. కాని ప్రత్యేకంగా ప్రభుత్వాలు గమనించవలసింది ఏమిటంటే స్థూల సంపద పెరుగుతోంది సంతోషమే. కాని ఆ స్థూల సంపద దేశంలోని,రాష్ట్రంలోని సామాన్యులకు ప్రతి ఒక్కరికీ చెందుతోందా లేదాన్నది . సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాల వారు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారటీలు, అగ్రవర్ణాలలో వున్నా అధిక దారిద్ర్యంతో బాధ పడుతున్న వారు అందరికీ ఈ పెరుగుతున్న అభివృద్ధి ద్వారా జరుగుతున్న మేళ్లు, సంపద అందరికీ చేరుతున్నాయా లేదాన్నది గమనించాలి.

అధ్యక్షా, ఇంతకు ముందు అధికారరలో ఉన్న ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వానికంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ స్థూల సంపద పెరిగినప్పుడు, అది సమాజంలో అట్టడుగున ఉన్న వారికి ప్రయోజనకరంగా ఉండేలా చేస్తే బాగుంటుంది, ఎఫెక్టివ్‌గా చేస్తుంది అన్న భావనతో ఉన్నారు. తప్పకుండా చేస్తుందని అనుకున్నారు. కాని మా ప్రభుత్వం ఆ విధంగా కాదు పెరుగుతున్న సంపద సాధారణ ప్రజలకు చెందాలని చూస్తున్నది. చుక్కల్లా పడటం కాదు. పెరుగుతున్న సంపద బాగా ధారళంగా ప్రవహించాలి సామాన్య మానవుని దగ్గరకు అన్న సంకల్పంతో ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గడచిన 4 సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉంది. అంతకు ముందు దాదాపు 10 సంవత్సరాలు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది. రాష్ట్రానికి సంబంధించిన స్థూల ఉత్పత్తులు కానీ, రాష్ట్రానికి సంబంధించిన మొత్తం పెరుగుదలకానీయండి, ఆయా సంవత్సరాలలో పెరిగిన సంపదను బట్టి స్థూలంగా మనం బేరీజు వేసుకోవడానికి అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పని చేస్తున్న స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ చాలా జాగ్రత్తగా, మిగిలిన అన్ని దేశాలలోనూ , ప్రపంచంలో అన్ని దేశాలలో జరుగుతున్నదే , మన దేశంలో కూడా ప్రతి రాష్ట్రంలో చాలా జాగ్రత్తగా ఏఒక్క విమర్శా రాని విధంగా ఏ రాష్ట్రానికి సంబందించినా, ఏ దేశానికి సంబంధించినా, జిల్లా , మండల లెవెల్ వరకూ కూడా పెరుగుతున్న సంపద వస్తున్న మొత్తం ఉత్పత్తులూ జాగ్రత్తగా బేరీజు వేసి అది 10 సంవత్సరాలకో 20 సంవత్సరాలకో కాన్‌స్టెంట్ ప్రైసస్ సెలెక్టు చేసుకుని, అందులో ఏ విధంగా జరుగుతున్నాయో చూడాలి. లేదా ఇన్‌ఫ్లేషన్‌ను కూడా లెక్కలోకి తీసుకుని కరెంటుప్రైసెస్ ఏ విధంగా పెరుగుతున్నాయో చాలా జాగ్రత్తగా ఎస్సెస్ చేస్తారు ఈ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్. ఆ విధమైన ఎస్సెస్‌మెంట్ ప్రకారం

తెలుగు దేశం పార్టీ ఈఅధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలం అంటే 1994-95 నుంచి 2003-04 వరకూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి 5.85 శాతం వరకూ పెరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ మార్చి వరకు కూడా కలుపుకుంటే, ఈ నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి 8.73 శాతం పెరిగింది. అంతకు ముందు పది సంవత్సరాల సగటు సాలీనా పెరుగుదల 5.85 అయితే ఈ నాలుగు సంవత్సరాలలో సగటు సాలీనా పెరుగుదల 8.73 శాతం . నిజానికి మేము వచ్చిన మొదటి సంవత్సరానికి పెరిగిన అభివృద్ధి ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వా లు వారు చేసిన పనుల వల్లనే, మేం అధికారంలోకి వచ్చిన రెండవ సంవత్సరం నుంచి పెరిగిన లెక్క చూసినా, ఆ విధంగా గడచిన మూడు సంవత్సరాలకు సంబంధించి అంటే మేం వచ్చిన మొదటి సంవత్సరాన్ని తీసి వేసి , ఈ మూడు సంవత్సరాల అభివృద్ధిని లెక్కలోకి తీసుకుంటే 9.32 శాతం అభివృద్ధి పెరిగింది.

ఉ.11.30

ఇది జాతీయ అభివృద్ధి రేటుకంటే కూడా ఎక్కువగానే ఉంది. మరి ముఖ్యంగా, ఈ సంవత్సరానికి వస్తే. జాతీయాభివృద్ధి రేటు 8.7.3 ఉంటే. మనం 10.3.7 శాతం పెరుగుతున్నాం. మేము కూడా ఊహించలేదు. ఇంత బాగా పెరుగుదల వస్తోందని. ఇప్పటికి 10.3.7 శాతం ఉంటున్నాం కాని, ఇంకా మార్చి ఎండింగ్ ఫైనల్ ఫిగర్స్ రాలేదు. ఇవి అన్నీ అడ్వాన్స్‌డ్ ఎస్టిమేట్స్ అంటారు. ఫైనల్ ఫిగర్స్ వచ్చేసరికి. నాకు పూర్తిగా నమ్మకం వుంది. ఇవి 10.3.7 శాతం పైన మరొక్క శాతమైనా, ఒకటిన్నర శాతమైనా పెరిగి పదకొండున్నర, 12 శాతం వరకు పోతుందనుకొంటున్నాను. ఎందుకంటే, ఇంతకుముందు, చాలా సంవత్సరాల విషయాలు చూస్తే. ప్రతి సంవత్సరం కూడా అడ్వాన్స్‌డ్ ఎస్టిమేట్స్ కంటే ఫైనల్ ఫిగర్స్ బాగా ఎక్కువ ఉంటున్నాయి. పోయిన సంవత్సరానికి అడ్వాన్స్‌డ్ ఎస్టిమేట్స్ 7.1.7 అయితే, ఫైనల్ ఫిగర్స్ 8.8.7 వచ్చింది. ఆంతకుముందు సంవత్సరం 7.5.5 అడ్వాన్స్‌డ్ ఎస్టిమేట్ అయితే, ఫైనాన్షియల్ ఫిగర్ 8.7.2 వచ్చింది. దానికంటే ముందు సంవత్సరం 4.9.6 అడ్వాన్స్‌డ్ ఎస్టిమేట్ అయితే, ఫైనాన్షియల్ ఫిగర్ 6.9.6 వచ్చింది. ఆ విధంగా అధ్యక్షా, ఆ 10.3.7 శాతం ఇంకా కూడా పెరుగుతుందని ఆశిద్దాం. ఒక్కొక్క శాతం gross state domestic product పెరిగిందంటే. దానికి కొంత ఇంచుమించుగా పెరిగిన gross state domestic productలో కొంత క్యాపిటల్ ఎసెట్‌కి సంబందించిన పెట్టుబడుల తీసి వేసి. జనాభా పెరుగుదలను కూడా తీసివేసి. మిగిలినది percentage of percapita పెరుగుదల అంటారు. అంటే 10.3.7 gross state domestic product ఉంటే మన రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా కేవలం సంవత్సరానికి 1.15 ఉంటుంది కాబట్టి. ఇంకా కాపిటల్ ఎక్స్‌పెండీచర్ కొంత తీసి వేసినా కూడా 8 ½, 8.7 శాతం కనీసం ఈ సంవత్సరం పర్ క్యాపిటా పెరుగుదల ఉంటుంది అనుకొంటున్నాను. ఒక్కొక్క సంవత్సరానికి 8.7 శాతమో, 9 శాతమో పర్ క్యాపిటా పెరుగుదల ఉంటే. ఇది చూడడానికి ఒక శాతమో, రెండు శాతమో, ఎనిమిది శాతమని చాలా తక్కువగా కనబడతాయి కాని. 8 శాతం, 9 శాతం పర్ క్యాపిటా పెరుగుదల ఉందనంటే. కేవలం ఒక అయిదు, ఆరు సంవత్సరాలలోనే సగటున ప్రతి మనిషికి సంబందించిన ఆదాయం రెట్టింపు అవుతుంది. ఈ రోజు రు.10 వేలు సంపాదిస్తున్న వ్యక్తి, మరో 5, 6 సంవత్సరాలలోపల రు.20 వేల రూపాయలు సంపాదిస్తాడు. మళ్లీ ఇన్‌ఫ్లేషన్ లెక్కలోకి తీసుకొని కాదు చెపుతున్నది. ఇన్‌ఫ్లేషన్‌కి సంబంధించిన పెరుగుదల తీసివేసి. ఆ విధంగా, నిజమైన ప్రగతి పథంలో రాష్ట్రం

పయనిస్తుంది. నిజమైన పెరుగుదల ఇవ్వాళ కనబడుతుంది. గడచిన 3 సంవత్సరాలకంటే, ఈ సంవత్సరం మరింత బాగా. దీనికి కారణం అధ్యక్షా. ఏదో సరదాగా పెరుగుదల రావడం లేదు. ఊరికే మనమేదో అనుకుంటే పెరుగుదల రావడం లేదు. దీనికి ప్రధానమైన కారణాలు. ఒకటి ముఖ్యంగా మన రాష్ట్రాలలాంటి రాష్ట్రాలలో ఇంకా కూడా అగ్రికల్చరల్ ఎకానమీ బాగా ఎక్కువగా. వర్షాధారము పైన ఆధారపడి వున్నది కాబట్టి. దేవుడి దయ అయితే మొట్టమొదటి అంశంగా ఎప్పుడు కూడా ఉండాల్సిందే. ఎందుకంటే, దానికి ఒకవేళ వర్షాలు సరిగా రాకపోతే. కావలసిన విధంగా ప్రాజెక్టులలో స్టోరేజ్ వాటర్ వుండి. తరువాత సంవత్సరానికి కూడా క్యారీ ఓవర్ కాపాసిటీస్ ఇంకా మనకు లేవు. కాబట్టి, దేవుడి దయ తప్పనిసరిగా వుండాల్సిందే. గడచిన 4 సంవత్సరాలుగా దేవుడి దయ కూడా బాగానే వుంది. దానికితోడు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు. ఒక మంచి ఆలోచనా విధానాలతో తీసుకున్న చర్యలు. రాష్ట్ర ప్రభుత్వం వరకు అయితే. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే చేసిన అత్యంత మంచి పని. ఈ రాష్ట్రానికి సంబందించిన పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ కూడా కాల పరిమితి విధించి పూర్తి చేయాలి. గడచిన కొన్ని దశాబ్దాలుగా మాకు ఈ పెండిగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని. ప్రజలయొక్క అభిష్టం మేరకు విపరీతమైన కరువులు వస్తున్నాయి. మమ్ములను ఆదరించండి, ఆదుకోండని ప్రభుత్వాల వైపు చూస్తూ వుంటే. ఇవి ఇంతకుముందున్న ప్రభుత్వాలు చేయలేకపోయాయి. ఈ ప్రభుత్వం ఇది ప్రధానమైన అంశంగా తప్పకుండా తీసుకోవాలని. మేము అధికారంలోకి వచ్చిన వెనువెంటనే. ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా. ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. ఇది ఒక అత్యంత ప్రధానమైన అంశంగా తీసుకొని. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు ఉచిత కరెంట్ ఇవ్వడం గాని. కరెంట్‌కు సంబంధించిన, రైతాంగానికి సంబంధించిన, కరెంట్ బకాయిలు రు.13 వందల కోట్లు మాఫీ చేయడం గాని చేసి. వెనువెంటనే ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాం. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని. ఇప్పటికే వీటికి సంబంధించిన కనీసం గడచిన 3 సంవత్సరాలలో మేము చేసిన పనుల వల. 14 లక్షల ఎకరాలు క్రొత్తగా సేద్యపు నీటి రంగంలో అందుబాటులోకి విచ్చింది. ఇది ఒక ప్రధానమైన కారణం అయ్యింది ఈ పెరుగుదల. అంతేకాదు, దీనికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు దయచేసి చూడండి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో రు.1770 కోట్లు ఇరిగేషన్‌లో ప్లాన్ బడ్జెట్ ఎలక్షన్ సంవత్సరంలో 2003-04వ సంవత్సరంలో. వాళ్ల 10 సంవత్సరాలలో చాలా పెద్ద బడ్జెట్‌గా కేటాయించారు. ఆ రు.1770 కోట్లు వారి బడ్జెట్ గా కేటాయిస్తే. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో దానిని రు. 3,300 కోట్ల చేశాం. రెండవ సంవత్సరంలో రు. 6,350 కోట్లు కేటాయించాం. మూడవ సంవత్సరంలో రు. 9,100 కోట్లు కేటాయించాం. జరుగుతున్న సంవత్సరం అంటే వచ్చే మాసానికి పూర్తి అయ్యే ఈ సంవత్సరంలో రు. 13 వేల కోట్లు కేటాయించాం. సభకిచ్చిన బడ్జెట్‌లో వచ్చే సంవత్సరానికి అది రు. 16,500 కోట్లు ప్రతిపాధించాం. ఇంత పెద్దఎత్తున, ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన మేము పెడుతున్న ఖర్చు. కేవలం సేధ్యపునీటి రంగంలో అదనపు ఆయకట్టు తీసుకురావడానికి మాత్రమే కాదు ఉపయోగపడేది. దీనితోబాటుగా పనులు బాగా జరగడానికి అవకాశం వస్తుంది. సామాన్యుల నుంచి ప్రతి ఒక్కరికి పనులు క్రియేట్ చేయడానికి ఉపయోగపడుతుంది. దానివల్ల డీజిల్ ఖర్చులు పెరుగుతాయి. సిమెంట్ వాడకము పెరుగుతుంది. స్టీల్ వాడకము పెరుగుతుంది. ట్రాన్సిపోర్టేషన్ పెరుగుతుంది. ఈ విధంగా, virtue cycle అంటారు. ఒక మంచి పని జరిగితే. ఆ మంచి పని వల్ల రెండవ మంచి పని జరుగుతుంది. దానివల్ల మూడవ మంచి పని జరుగుతుంది. ఆ విధంగా virtue cycle లాగా

ఒక దాని నుంచి చూసి రెండవ మంచి పని జరిగినట్లుగా. అట్లాగే, హౌసింగ్‌లో కూడా తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో. అయిదు, ఆరు వందల కోట్ల రూపాయలు కూడా హౌసింగ్‌కి కేటాయించబడలేదు. ఈ సంవత్సరం హౌసింగ్‌కు సంబంధించి కేటాయింపులు రు.5,100 కోట్లు. ఈ హౌసింగ్ వల్ల కూడా, హౌసింగ్‌లో ప్రభుత్వం ఇచ్చేది రు.25 వేలు అయినా, రు.24 వేల 5 వందల అయినా. బ్యాంకుల నుండి మళ్లీ రు.10 వేలో. రు.24,500 ప్లస్ యన్.ఆర్.ఐ.జీ.పి క్రిందా రు.3,200, లెట్రిన్స్‌కి ఇచ్చే మరో రు.3100 అంతా కలిపి రు.31,000 అయినాకూడా,

ఉ.11.40

ఇది కాక మళ్లీ బ్యాంకుల నుంచి పది వేల రూపాయలు మొబిలైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. కొన్ని కొన్ని చోట్ల ఇరవై వేల రూపాయలు కూడా చేయగలుగుతున్నాం. దానితోపాటు ఎవరైతే లబ్దిదారుడు ఉన్నాడో తాను కూడా ఇంకో అయిదు వేలో పదివేలో ఖర్చు పెట్టుకుని తన ఇళ్ల ఇంకొంచం బాగా కట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈ విధంగా బోలెడంత ఆక్టివిటీ పెరుగుతుంది, దాని వల్ల మేసన్స్‌కు పని, కూలీలకు పని అన్ని రకాలుగా పనులు బాగా పెరుగుతున్నాయి. మెటల్ కొట్టే వాళ్ల దగ్గరినుంచి మొదలుకొని ఇసుకు తోలే వాళ్ల దగ్గర నుంచి మొదలు పెట్టి , ఇటుకలు తయారు చేసే వాళ్ల దగ్గరినుంచి మొదలుపెట్టి ప్రతి ఒక్కరికి ఆ విధంగా పనులు పెరుగుతున్నాయి కాబట్టి this is a growth cycle . ఆ విధంగా పెరుగుతున్నాయి. నిజంగా ఇది మాకు తోచిన ఆలోచన కాదు. వివిధ దేశాలలో ఇటువంటి ప్రక్రియలు జరిగాయి కాబట్టే ఇటువంటి ప్రక్రియ మన రాష్ట్రంలో కూడా చేయగలిగితే మనకు సంబంధించిన సంపద పెరుగుతుంది. ఒకవైపు బీదవాడికేమో ఒక పర్మినెంట్ అస్సెట్ అవుతుంది, రైతుకు శాశ్వతమైనటువంటి ప్రయోజనం వచ్చేట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లు జరుగుతాయి. శాశ్వతంగా నీటిపారుదల రంగానికి సంబంధించిన ప్రయాజనాలు ఉంటాయి. దానితో పాటు ఈ విధంగా ఆర్థికమైన పెరుగదల కూడా జరుగుతుంది . నేను ఈ హౌస్‌లో కాదనుకోండి నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2002 వ సంవత్సరంలో ఇటువంటి గవర్నర్స్ అడ్రస్‌కి దానికి సంబంధించిన చర్చకు జవాబు చెప్పేటప్పుడు నేను చైనీస్ ఎక్స్‌పీరియన్స్ చెప్పడం జరిగింది . చైనాలో 80వ దశకంలో ఎకానమీని క్విక్ స్టార్ట్ చేయాలని ప్రయత్నం చేశారు, ఎకానమీని బాగా ముందుకు తీసుకుపోవాలని ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో భాగంగా ఆ దేశానికి సంబంధించి ప్రతి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కూడా పది సంవత్సరాల కాల పరిమితి విధించి ఈ పది సంవత్సరాలలో ఏది ఏమైనా పూర్తి చేయాలని చెప్పి ఒక దృఢ సంకల్పంతో ముందుకు పోయాము. ఒక దేశానికి సంబంధించిన ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అటువంటి వెసులుబాటు ఉండదు కాని దేశానికి సంబంధించిన ప్రభుత్వమైతే డెఫిసిట్ ఫైనాన్సింగ్‌తో కూడా పని చేయొచ్చు. అంటే డెఫిసిట్ ఫైనాన్సింగ్ ఎక్కువగా తీసుకుంటే మళ్లీ ఇన్‌ఫ్లేషన్ పెరగడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి దానిని చూసుకుని ఇన్‌ఫ్లేషనరీ ట్రెండ్స్‌లో పడకుండా, ఆ విధంగా డెఫిసిట్ ఫైనాన్సింగ్ చేసుకోవడానికి దేశ ప్రభుత్వాలకు అవకాశం ఉంటుంది. డబ్బు ఉన్నా లేకపోయినా కూడా ఒక సంవత్సరం మొదలయ్యేటప్పుడు వాళ్లకు నెగటివ్‌తో మొదలు కాదు. ఆ సంవత్సరానికి సంబంధించిన ఆదాయానికంటే ఎక్కువ ఖర్చు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా వాళ్లు పది సంవత్సరాల కాలంలో ఆ దేశానికి సంబంధించిన ప్రతి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేశారు. ఒకవైపేమో రైతులకు సంబంధించిన ప్రయోజనాలు బాగా పెరుగుతాయి, పంటలు బాగా పండటానికి

అవకాశం వస్తుంది దానితో పాటు ఈ విధమైన ఎకానమీ ఆక్టివిటీ పెరుగుతుంది. ఎప్పుడైనా మీరు ఒకటి గమనించండి వ్యవసాయానికి సంబంధించిన ఆదాయం బాగా ఉంటే , ఎప్పుడైతే తనకున్న ఖర్చుకంటే అదనంగా ఆదాయం వస్తే ఆ అదనంగా వచ్చిన ఆదాయం మరో విధమైన ఆక్టివిటీస్‌కి లేకపోవడానికి రైతుకు అవకాశం ఉంటుంది . చిన్న చిన్న గ్రామాలలో చిన్న చిన్న వేరుసెనగ ఫ్యాక్టరీలు అనుకోండి అట్లాగే రైస్ మిల్లులు అనుకోండి లేకపోతే ఇంకొంచం అవకాశం ఎక్కువ వస్తే పట్టణాలకు వెళ్లి మరో చిన్న సైజు స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ అనుకోండి లేదా ఇంకొంచం అవకాశం వస్తే కొడుకులు ఏమైనా బయట రాష్ట్రాలకో బయట ప్రాంతాలకో వెళ్లి కాంట్రాక్ట్ పనులకు అనుకోండి ఆ విధంగా వ్యవసాయానికి సంబంధించిన ఆదాయాలు పెరిగితే మరో పనో, ఇంకో పనో, ఇంకొకటో చేసుకుని వారు వారికి సంబంధించిన పిల్లలు మరో ప్రాంతానికైనా వెళ్లి పెరగడానికి అవకాశం ఉంటుంది . ఇవ్వాళ హైదరాబాదు ఎక్స్‌పీరియన్సే చూడండి హైదరాబాదులో జనరల్‌గా మంచి మంచి పారిశ్రామిక వేత్తలు కానివ్వండి మంచి వాణిజ్య వేత్తలు కానివ్వండి వివిధ రంగాలకు సంబంధించిన భాగం ముందుకు వచ్చిన వాళ్లు ఎక్కువ కోస్తాలో కూడా నాలుగు జిల్లాలకు సంబంధించిన వాళ్లు తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు వారు ఆ విధంగా ప్రతి రంగంలోనూ బాగా పరిణితి చెందడానికి ప్రధానమైన కారణం వీళ్లలో ఈ జెనరేషన్‌కి సంబంధించిన వారు కాదు, సర్ ఆర్థర్ కాటన్ అని చెప్పి నేను మనవి చేస్తున్నాను . 150 సంవత్సరాల క్రితం కృష్ణా, గోదావరి అండ్ నెల్లూర్ డేల్టాలు ఎందుకు మా జిల్లాలో కూడా తేడా కనిపిస్తుంది, కర్నూలు, కడపకి సంబంధించిన మీ జిల్లాల్లో కూడా తేడా కనబడుతుంది. కె.సి కెనాల్ ద్వారా ఆ రెండు మూడు తాలూకాలు మీ జిల్లాలో, రెండు మూడు తాలూకాలు మా జిల్లాలో కూడా, ఆ జిల్లాల్లో మిగిలిన ప్రాంతాలకు సంబంధించిన వాళ్లకు ఈ రెండు మూడు తాలూకాల్లో బతుకుతున్న వాళ్లకు ఎంత తేడా ఉందంటే అంత తేడా కనబడుతుంది. 150 సంవత్సరాలు వస్తున్నాయి కాబట్టి ఇంకో చోటికో ఇంకో చోటికో పోయి వారు పెరగడానికి అవకాశం ఇచ్చాం కాబట్టి ఆ విధంగా వారు వ్యవసాయానికి సంబంధించిన ఆదాయం పెంచాలంటే ఏ ఎకానమీ స్ట్రాంగ్‌గా ఉండాలంటే ముందుకు రావాలి. ఇదే విధంగా రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలంటే 150 సంవత్సరాల క్రితం ఆ 4, 5 డెల్టాలు బాగా వచ్చాయి. కె.సి కెనాల్స్, పెన్నా, డెల్టాలతో సహ, గోదావరి, కృష్ణా డెల్టాలు, తెలంగాణా ప్రాంతాన్ని తీసుకుంటే ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే కొద్దిగా అభివృద్ధి జరిగింది అది కూడా నిజాం సాగర్ వల్ల మిగిలిన ఏ జిల్లాలోనూ అటువంటి అభివృద్ధి మనకు కనబడదు. కాబట్టి మిగిలిన రంగాలకు పోవడానికి అవకాశాలు తక్కువ వస్తాయి. ఆ ప్రాంతానికి సంబంధించిన యువకులకు, ఎంటర్‌ప్రెన్యూవర్స్‌కు పోవడానికి అవకాశాలు లేనప్పుడు వారి పెరుగుదలకు కూడా అవకాశాలు ఉండవు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రం సర్వతోముఖమైన అభివృద్ధి చెందాలని చెప్పి ప్రయత్నం చేసిన తర్వాత నాగార్జునసాగర్ ఆయకట్టు వచ్చిన తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కట్టినప్పటినుంచి కూడా ఆలోచన చేయండి, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కట్టాలని ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెడితే సంజీవరెడ్డిగారో లేకపోతే బ్రహ్మానందరెడ్డి గారో సాగర్ ప్రాజెక్ట్ మొదలవుతుందనే పరిస్థితి వచ్చేసరికి , సాగర్ ప్రాజెక్ట్ కట్టడానికి ఒక సిమెంట్ ఫ్యాక్టరీ కావాలని చెప్పి ఒకటో రెండో సిమెంట్ ఫ్యాక్టరీలు వచ్చాయి. స్టీల్ ఫ్యాక్టరీలు ఒకవేళ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కాకపోయినా దానికి సంబంధించి చాలా వచ్చాయి . దానికి సంబంధించిన అవసరం కొద్ది స్టీలు, సిమెంటు ఉత్పత్తులు చేసే ప్రక్రియ అప్పుడే మొదలైంది . నాకు తెలిసి మొట్ట మొదటి సిమెంటు ఫ్యాక్టరీ నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌తో పాటు వచ్చిందనుకుంటాను అది కె.సి.పి ఫ్యాక్టరీ . అక్కడ ప్రాజెక్టే కట్టాలని ఆలోచన రాకపోతే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ కూడా వచేచది కాదేమ్లో. ఆ విధంగా ఒకదానికొకటి

పెరుగుదలకు అవకాశం వస్తుంది. ప్రభుత్వానికి సంబంధించిన పెట్టుబడులు పెడితే ఎప్పుడైనా పబ్లిక్ ఎక్స్‌పెండీచర్ ఎక్కడైనా పది రూపాయలు పెడితే ప్రైవేట్ రంగానికి సంబంధించిన పెట్టుబడులు మరో ముప్పై రూపాయలు, నలభై రూపాయలు రావడనికి అవకాశం ఉంటుంది, మూడింతలు, నాలుగింతలు రావడానికి అవకాశం ఉంటుంది . This is also another known economic principle. ప్రభుత్వానికి సంబంధించిన పెట్టుబడులు పెట్టాలి, పెట్టండి, ఎ.పి. జెన్‌కో లాంటి సంస్థలు స్ట్రెంతెన్ చేయండి అని నేను ఇంతకు ముందు ప్రతిపక్షంలో ఉండగా ఆరోజు అధికారంలో ఉన్న వారి దగ్గర ఘోష పెట్టినా, అసెంబ్లీలో ఎన్నిసార్లు మాట్లాడినా ప్రభుత్వ రంగ సంస్థలను ఆ రోజు నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేశారు. ఇవ్వాళ ఆ విధంగా కాకుండా ఎ.పి.జెన్‌కో లాంటి సంస్థలను మళ్లీ పూర్తి స్థాయి అధికారం వైపు తీసుకెల్తుంది . ఒక్క ఎ. పి . జెన్‌కో విషయానికొస్తే ఎ. పి. జెన్‌కో వరకే దాదాపు తొమ్మిది వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్రక్రియ మొదలైంది . అంటే ఒక్క ఎ. పి . జెన్‌కో ద్వారానే 36 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి వస్తుంది . ఈ విధంగా పబ్లిక్ సెక్టర్‌నూ, గవర్నమెంట్స్ స్పెండింగ్‌నూ అండ్ క్యాపిటల్ అస్సెట్స్‌నూ పెట్టగలిగాము కాబట్టే ఇరిగేషన్ పైన, హౌసింగ్ పైన, ఎ. పి . జెన్‌కో లాంటి సంస్థలపైన పెంచగలిగాము కాబట్టి ఇది ఒక మంచి virtuous సైకిల్ వచ్చింది.

ఉ.11.50

దానితో పాటు మేము చేసిన ఒక ప్రధానమైన అంశము ఏమిటి అంటే, ఎన్నికల కంటె ముందు మేము చేసిన వాగ్ధానం మేరకు కేవలం వాగ్ధానం అంటే వాగ్ధానంగా చేయలేదు అది. డ్వాక్రా మహిళలకు పావల వడ్డీకి ఋణం ఇచ్చే ఏర్పాటు చేస్తామని చెప్పి మేం అంటే ఈ ఋణం కూడా, మంచి economic philosophy వుంది. ఒక ఆలోచనా విధానం వుంది. మేము చేసిన ఆలోచన, ఎవ్వరికైనా కూడా సాధికారత కావాలంటే, మరి ముఖ్యంగా బీద వాళ్లకు సాధికారత మాటలు చెబితే, సాధకారత కాదు. డ్వాక్రా మహిళలకు ఆకాశాన్ని తీసుకుని వచ్చి వాళ్ల తలల మీద పెడతామని చెప్పితే, మాటలతో ప్రయోజనం వుండదు. వాళ్లను ఎక్కడైనా మీటింగులకు తీసుకునివచ్చి, ప్రభుత్వ ఖర్చులతో మీటింగులకు తీసుకుని వచ్చి, మీరు మాతో పాటు వున్నారు అని అంటే దాని వల్ల మేలు జరుగదు, ప్రయోజనం జరుగదు. నిజమైన సాధికారత వాళ్లకు కావాలంటే వాళ్లకు కావలిసినంత పెట్టుబడి, తక్కువ వడ్డీకి ఇప్పించడానికి ప్రయత్నం చేయాలి. మనకు తెలుసు, గ్రామాల్లో ఏ చిన్న వ్యాపారం చేసుకోవాలన్న కూడా, ఒక రెండు వేలో, ఐదు వేలో, పది వేలో పెట్టుబడులు కావాలంటే వడ్డీ వ్యాపారస్థుల దగ్గరకు వెళ్లాలి. రెండు రూపాయల వడ్డీకి ఇస్తే చాలు అది, ధర్మాతుడు అనుకోవాలి. మూడు రూపాయల వడ్డీకి ఇస్తే సాధారణ మనిషి అని చెప్పి అనుకోవాలి. ఇంక గిరి,గిరి వడ్డీలుంటాయి. వంద రూపాయలు అప్పు ఇచ్చామంటారు. మొదటి రోజే పది రూపాయలు తీసుకుంటారు. వంద రూపాయలు ప్రతి రోజు రోజుకు రూపాయి చొప్పున వెనక్కి లాగుతారు. గిరి,గిరి వడ్డీ అంటారు, దాన్ని. అరవై శాతం వడ్డీకి లెక్క అవుతుంది అది. ఐదు రూపాయల వడ్డీ అరవై శాతం వడ్డీ. ఆ విధంగా అరవై శాతం కాకుండా, 36 శాతం కాకుండా, 24 శాతం కాకుండా పేదవాళ్లకు కావల్సినంత వడ్డీ అత్యంత తక్కువ రేటుకు ఇప్పించాలి అని. బ్యాంకులు కూడా మేము అధికారంలోకి వచ్చే సరికే 11 శాతం, 12 శాతానికి ఇస్తున్నాయి. బ్యాంకులతో కూడా మాట్లాడినాము. బ్యాంకులు ఇచ్చే వడ్డీని తగ్గించమని కోరాం . వారు తొమ్మిది శాతం వరకు తగ్గించడానికి ఒప్పు కున్నారు. అంతకు ముందు ఇస్తున్న 11, 12 శాతం నుండి 9 శాతానికి తగ్గించడానికి బ్యాంకులు

ఒప్పుకున్నాయి. దానితో పాటు మేము, ఈ మహిళలు డ్వాక్రా సంఘాలు, సక్రమముగా మీరు అప్పులు చెల్లించండి, instalments మీరు సక్రమముగా కట్టండి. మీరు సక్రమముగా వడ్డీ కట్టిన రోజున మీపైన కేవలం మూడు శాతం వడ్డీ మటుకే పడుతుంది. మిగిలిన ఆరు శాతం వడ్డీ, మేము మీ తరుపున ప్రభుత్వము కడుతుంది. అని వీళ్లను బాగా ట్రైనింగు ఇచ్చి, కట్టవలసిన అవసరాన్ని బాగా చెప్పి, కడితే కేవలం పావల వడ్డీయే వీళ్లకు వర్తిస్తుందని చెప్పి, ఒక్క వడ్డీలో ఎంత తేడా వుంటుందో గమనించండి. ఒక్క పది వేలరూపాయల అసలుకు సంవత్సరానికి 36 శాతం వడ్డీ అనుకున్నా కూడా సంవత్సరానికి అ పది వేల రూపాయలకు 3,600/- రూపాయలు వడ్డీ కట్టాలి. అది కాకుండా మూడు శాతం వడ్డీ అయితే కేవలం మూడు వందల రూపాయలు వడ్డీ కట్టాలి. పది వేల రూపాయలకు వడ్డీ పావల వడ్డీ ప్రకారమైతే మూడు వందలరూపాయలు వడ్డీ సంవత్సరానికి కట్టాలి. పది వేల రూపాయలకు పావల వడ్డీ అయితే సంవత్సరానికి మూడు వందల రూపాయలు అవుతుంది. వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళితే సాదారణ వడ్డీ వ్యాపారస్థులు, సగటు వడ్డీ వ్యాపారస్థుల దగ్గరకు వస్తే సంవత్సరానికి పది వేల రూపాయలకు వడ్డీ, మూడు వేల రూపాయలు వస్తుంది. ఆ తేడా వడ్డీ 3,300/- ఈ డ్వాక్రా మహిళలకు మిగులుతే అదే తనకు మళ్లి పెట్టుబడిగా కూడా ఉపయెగపడుతుంది. ఈ విధమైన ఆలోచనలు మేము వీళ్లకు చేశాం, కాబట్టె ఒక వైపు బ్యాంకులను ప్రభావితం చేసి వడ్డీ సబ్సిడి సక్రమంగా వడ్డీలు కట్టిన రోజుననే వర్తింపజేశాం. కాబట్టి బ్యాంకులు చాలా సంతోషపడ్డాయి. వీళ్లు క్రమశిక్షణతో అప్పులు చెల్లించాలనే ఆలోచన వీళ్లు చేశారు. ఈ విధంగా ఉభయ తారకంగా, డ్వాక్రా మహిళలకేమో తక్కువ వడ్డీకి ఋణం వస్తుంది అనే మేలు వీళ్లకు చూపించి, బ్యాంకులు చాలా సక్రమంగా వడ్డీలు కడుతున్నారని మేము వాళ్లకు చూపించడం జరిగింది. ఇని ఈ స్పూర్తి మాది కాదు. ఇందిరమ్మ స్పూర్తి ఇది. ఇందిరా గాంధి స్పూర్తి ఇది. (చప్పట్లు). బ్యాంకుల జాతీయకరణ చేసిన రోజున భారత దేశంలో నాకు తెలిసి మొట్టమొదటగా differential interest rate ప్రవేశపెట్టింది శ్రీమతి ఇందిరా గాంధి గారు. ఆమె పోయిన తరువాత గట్టిగా ఎవరూ దాన్ని గురించి పట్టించుకున్న వాళ్లు లేరు. కాని ఆ స్పూర్తితో మా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం అటున్నాం కాబట్టి తప్పని సరిగా పేద మహిళలకు ఈ విధమైన సాధికారత తక్కువ వడ్డీకి ఇప్పించ గల్గితే వారు నిజమైన శక్తికి ఎదుగుతారని మేము చెసిన ప్రయత్నం . మేము, women empowerment, మహిళల సాధికారత అంటే మాములు మాటలు కాదు, చేతల్లో కావాలి. అది చెప్పి తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో వున్న చివరి సంవత్సరంలో ఈ డ్వాక్రా మహిళలకు బ్యాంకులు ఇచ్చిన ఋణాలు కేవలం ఏడు వందల కోట్ల రూపాయలు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం అది 1100 కోట్ల రూపాయలు. 700 కోట్ల నుండి 1100 కోట్ల రూపాయుల వరకు పెరగడం పెద్ద కథ కాదు. Its an ordinary type of growth. ఒక 20 శాతం, 25 శాతం కాని, తర్వాతర్వాత పెరుగుదల చూడండి 1100 కోట్ల రూపాయలు సంవత్సరానికి 2100 కోట్ల రూపాయలయ్యింది. ఆ తరువాత సంవత్సరం 3,300 కోట్ల రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం, ప్రస్తుత సంవత్సరానికి అది 6,500 కోట్ల రూపాయలకు టార్గెట్ పెట్టుకున్నాం . అది 7000 కోట్ల రూపాయలు కావచ్చు. వచ్చే సంవత్సరానికి పది వేల కోట్లో, పన్నెండు వేల కోట్ల రూపాయల వరకు డ్వాక్రా మహిళలకు ఋణాలు ఇప్పించే ఏర్పాటు ఈ రాష్ట్రంలో జరుగబోతందనే విషయాన్ని మనవి చేస్తున్నాం . This is such an experiment అధ్యక్షా . ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన అధ్యక్షుడు ఇక్కడకు వచ్చి ఇటువంటి సాధికారత ఎక్కడ జరుగడం లేదని, మన మహిళలను చూసి ఇటువంటి స్పూర్తి ప్రతి ఒక్కరికి రావాలని చెప్పి, ఇతర దేశాల నుండి ప్రతి నెల

ఒకరో, ఇద్దరో ఇతర దేశాలకు సంబంధించిన డెలిగేషన్స్ రాష్ట్రానికి వస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన డెలిగేషన్స్ ప్రతి రోజు వస్తున్నాయి రాష్ట్రానికి. This is such a success story. Its a phenominal growth. అధ్యక్షా, ఈవిధమైన పెరుగుదల వస్తుంది కాబట్టే ఒకదానికొకటి తోడవుతుంది కాబట్టే, రాష్ట్రంలో సామాన్యుల యొక్క సంపద పెరుగుతుంది. కావల్సిన పెట్టుబడులు వస్తున్నాయి మహిళలకు. గొర్రెలు పెట్టుకుంటారు. బర్రెలు పెట్టుకుంటారు. మరో చిన్న వ్యాపారం చెస్తారు. లేదా ప్రభుత్వానికి సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్ దాన్యానికి ప్రొక్యూర్‌మెంట్, వరి దాన్యంలో ప్రొక్యూర్‌మెంట్, పాలసేకరణ,మొక్క జొన్నకు సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్. ఇది అది ఆనకుండా, ఏది అవకాశం వుండి, ఎక్కడ పది రూపాయలు వాళ్లు సంపాధించుకొని సమాజానికి ఉపయోగపడితే ఇవాళ తెలంగాణాకు సంబంధించిన రైతాంగం ఎంత సంతోషంగా వుంది, డ్వాక్రా మహిళలంటే. ఇంతకు ముందు వాళ్లు కేవలం ఈ దళారుల చేతుల్లో పడే వారు ఆయా గ్రామాలకు వచ్చి దళారులే కొనుకునే వాళ్లు. కనీసం కోస్తా, ఆంధ్రలో అయితే రైతులు మిల్లులకైనా తీసుకుని పొయే అలవాటు వుందికాని, ఇప్పటికి తెలంగాణా ప్రాంతాల్లోని చాలా గ్రామాల్లో, చాలా చోట్ల ఈ స్మాల్ టైం ఫీల్డర్స్, వాళ్లు కొనే పరిస్థితి. చిన్న చిన్న వ్యాపారస్థుల కొనుగోళ్లు ఎట్లుంటాయంటే, తక్కెడ్లు, తూకాలు ఏదో అంటారు. దానికి సంబంధించిన రాళ్లు రకరకాలుగా వుంటాయి. తూకపు రాళ్లు. అన్ని రకాలుగా ఎక్కడ ఎంత చిన్న మోసం చెయడానికి అవకాశం వున్నా ఎక్కడ వదలరు. అన్ని రకాలుగా ఇబ్బందులు పడే పరిస్థితి వారిది. ఇటువంటి పరిస్థితుల నుండి బయట పడ్డారు ఇవాళ. ఇవాళ మహిళల సాధికారత ఎంత పెరుగుతుందంటే, నేను మనవి చేస్తున్నా, ప్రతి మహిళ కూడా మన అందరి కళ్ల ముందు ఒక్కొక్క మహిళ ఇవాళ సగటున ఇరవై వేలు, నలభై వేలు, యాభై వేల రూపాయల వరకు ఋణం తీసుకుంటుంది. ఒక్కొక్క మహిళా సంఘం ఐదు లక్షలరూపాయల ఋణం తీసుకుంటుంది. మనం బాగా చేస్తున్నాం కాబట్టే, total financial inclusion అని చెప్పి బ్యాంకులు ముందుకు వచ్చి ఒక్కొక్క మహిళా సంఘానికి ఐదు లక్షల రూపాయల వరకు కూడా ఋణం ఇచ్చి, మేము డబ్బు ఇస్తున్నాం, మీకు సంబంధించిన ప్రైవేటు బాకీలు కూడా తీర్చుకోండి. లేదు గొర్రె కాని, బర్రె గాని మరో వ్యాపారం గాని చేసుకొండి. ఒకొక్కరు ఇరవై వేలు, నలభై వేల రూపాయలతో చేసుకొండి. దానితో పాటు మికు సంబంధించిన ప్రైవేటు బాకీలు తీర్చేయండి. మళ్లీ, మళ్లీ ప్రైవేటు వడ్డి వ్యాపారస్థుల దగ్గరకు వెళ్లొద్దండి అని ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు, వారికి ఉద్భోధించి, ప్రత్యేకంగా వాళ్లకు ట్రైనింగులు ఇచ్చే ఏర్పాటు చేసి వాళ్లలో నైపుణ్యత పెంచి, క్రమశిక్షణ పెంచి, ఇవాళ ఎంత బాగా, ఒక మూమెంట్‌గా తయారైపోయింది అంటే వాళ్లకు సాధికారత కేవలం మాటల్లో కాదు, చేతల్లో వస్తుంది.

మ.12.00

వాళ్లకు సాధికారత కేవలం మాట లలో కాదు, చేతలలో వస్తోంది. వాళ్ల భర్తల కంటే వీళ్ల ఆదాయం పెరిగిన పరిస్థితి వల్ల ప్రతి మహిళ పట్ల గౌరవం పెరుగుతోంది. వాళ్ల పిల్లలకు గాని భర్తలకు గాని మహిళల పట్ల గౌరవం పెరుగుతుంది. నేను మనవి చేసేది, ఈవేళ ఒక్కొక్క మహిళ రూ. 50 వేలు రుణం తీసుకునే పరిస్థితి వచ్చింది. మరి ఒకటి రెండు సంవత్సరాలలో లక్ష రూపాయలు తీసు కునే పరిస్థితి వస్తుంది. రాబోయే 2-3 సంవత్సరాలలో ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి డ్వాక్రా మహిళ లక్షాధికారి అవుతుంది. తన కాళ్ల మీద తను నిలబడగలుగుతుంది.

ఈ విధంగా మనం చేయగలిగాం కాబట్టే ఆంధ్రప్రదేశ్‌లో రూరల్ క్రెడిట్ డిపాజిట్ రేషియో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి బ్యాంకుల్లో డిపాజిట్ ఎంత వసూలు చేస్తున్నాయి? క్రెడిట్ ఎంత ఇస్తు న్నారు? గ్రామాలకి సంబంధించి భారతదేశంలో ఉన్న సగటు రూరల్ క్రెడిట్ డిపాజిట్ రేషియో 60:100 అంటే 60% అప్పులిస్తే 100% డిపాజిట్స్ వసూలు చేశారు మొత్తం భారతదేశానికి సంబంధించి. కాని మన రాష్ట్రంలో రూ.120 అప్పు ఇస్తే రూ.100 మటుకే డిపాజిట్సు ఉన్నాయి. అంటే బాగా ఎక్కువగా బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకునే అవకాశం ఏర్పడింది. ఆ విధంగా రూరల్ ఎకానమీ పెరిగింది.

మేము చేస్తున్న ఈ మంచి పనికి తోడు యుపిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక మొట్ట మొదటగా ద్రవ్యోల్బణం పెరగకుండా ఎంత ఎక్కువగా క్రెడిట్ ప్రజలలోకి పుష్ చేసే అవకాశం వుందో అంతా పుష్ చేశారు. మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో యుపిఏ ప్రభుత్వం బ్యాంక్‌లకు నిర్ద్వంద్వంగా చెప్పడం జరిగింది. మీరు వెనువెంటనే క్రెడిట్‌ను పెంచండి అని. అంతకు ముందు కంటే కనీసం రెట్టింపు చేయమని. మరీ ముఖ్యంగా రైతాంగం గురించి ఆదేశించారు, 3 సంవత్సరాలలో మీరు వ్యవ సాయానికి పంట రుణాలుగా ఇస్తున్న అప్పులు రెట్టింపు చేయాలని. ప్రతి సంవత్సరం 30-35% పెంచాలని నిర్ద్వంద్వంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రైతాంగానికి సంబంధించి అంతకు ముందు 11 శాతం నుంచి 13 శాతం వరకు బ్యాంకుల ద్వారానో, కోఆపరేటివ్ సొసైటీల ద్వారానో రైతులకు అప్పులు వచ్చేవి. ఇంత అప్పులు కట్టగలిగే పరిస్థితిలో రైతాంగం లేరు కాబట్టి వీటికి సంబంధించిన వ డ్డీలను తగ్గించాలని బ్యాంకులను ఆదేశించారు. 9% తగ్గించాలని బ్యాంకులు కేంద్ర ప్రభుత్వం ఆదే శాల మేరకు నిర్ణయించాయి. కానీ ఇది చాలదని, కేంద్ర ప్రభుత్వం మరో 2% సబ్సిడీ బ్యాంకులకు ఇచ్చి, కేవలం 7% వడ్డీ రైతులకు వర్తింపచేసేటట్టు ప్రయత్నం చేశారు. ఒకవైపు వడ్డీ తగ్గించారు. మరో వైపు ఇస్తున్న అప్పు రెట్టింపు అయింది.

దీనితో బాటు కేంద్ర ప్రభుత్వం చాలా రకాలుగా వ్యవసాయదారులకు మేళ్లు చేయాలన్న ఉద్దే శ్యంతో మొత్తం లోన్సు అన్నింటినీ 2004 వరకూ రీషెడ్యూలు చేయడం జరిగింది. 2006 మార్చి వరకూ ఈ రాష్ట్రంలో 16 జిల్లాలను రైతాంగానికి సంబంధించి తీవ్రమైన సంక్షోభిత జిల్లాలుగా గుర్తించారు. ఈ సంక్షోభిత జిల్లాలలో రైతులకు సంబంధించి వడ్డీ బకాయిలు రూ.2000 కోట్లు 2006 మార్చి వరకు రద్దు చేయాలని అన్నారు. అందులో వెయ్యి కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. మరో వెయ్యి కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి మేము భరించడానికి ముందుకొచ్చాం. 16 జిల్లాలలో దాదాపు 45 లక్షల మంది రైతులకు పూర్తిగా వడ్డీ మాఫీ చేయడం జరిగింది. అంతే కాదు, అంతకు ముందు బ్యాంక్ ముఖం చూడని 38 లక్షల మంది రైతులకు కొత్తగా అప్పులు ఇచ్చే ఏర్పాటు చేశాం. ఈ విధంగా చేయగలిగాం కాబట్టే అధికారం లోకి రాక ముందు తెలుగుదేశం పార్టీ చివరి సంవత్సరంలో టోటల్ అగ్రికల్చర్ క్రెడిట్ రూ. 9,000 అనుకుంటాను. అది ఇపుడు రూ.9 వేల కోట్ల నుంచి రూ. 22 వేల కోట్లు అయింది. అధ్యక్షా, 9 వేల కోట్లు ఎక్కడ? 22 వేల కోట్లు ఎక్కడ? ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి సహాయం చేసింది. రైతాంగాన్ని ఆదు కుంది. బ్యాంకులకు సంబంధించి నిర్ద్వంద్వంగా ఆదేశాలు ఇచ్చింది. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం చేయగలిగింది.

అలాగే ఎన్.ఆర్.ఇ.జి.పి కార్యక్రమాలు. చాలా జిల్లాలలో ఇప్పటికి కూడా పేదవాళ్లు వర్షాలు లేవనో, వర్షాలు వచ్చినా పని లేదనో వలసపోయే పరిస్థితి. ఆ పరిస్థితి ఉండకూడదని. ముఖ్యంగా మహబూబునగరు జిల్లా. పాలమూరు జిల్లా అంటేనే వలసలు పోడానికి అలవాటు పడిన జిల్లా. ఇటు వంటి పరిస్థితి ఉండనే ఉండకూడదని ఎంత ఖర్చు అయినా లెక్క చేయకుండా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అది 19 జిల్లాలలో అమలవుతోంది. మిగిలిన 3 జిల్లాలలో ఏప్రిల్ నుంచి అమలు చేసి, మొత్తం 22 జిల్లాలలో అమలు చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం కనీసం రూ.2 వేల కోట్లు దీని మీద ఖర్చు చేస్తున్నాము. దీనిలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం, 10 శాతం మనది. వచ్చే సంవత్సరం రూ.3 వేల కోట్లు ఖర్చు చేయాలని బడ్జెట్ కేటాయించాము. రూ.300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, రూ. 2,700 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం. ప్రతి జిల్లాలో రూ.100 కోట్లు లేక రూ.150 కోట్లు ఖర్చు చేస్తాం. ప్రతి చోటా అడిగిన ప్రతి వాడికి చట్టం అధికారం కల్పించింది. సామాన్యుడికి, చిన్న రైతుకి, సన్నకారు రైతుకి, రైతు కూలీకి ఎవ రికైనా సరే,ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా పనులు తక్కువగా ఉన్నాయని, నాకు పని ఇప్పించండి అంటే కనీస వేతనం రూ.80 కూలి పడేటట్లు సంవత్సరానికి కనీసం రూ. 100 రోజులు పని కల్పించేటట్లు హక్కు చట్టం కల్పించింది. అడిగిన 15 రోజులలో పని కల్పించలేకపోతే అలా కల్పించలేకపోయిన అధి కారిని దండిస్తూ ఫైన్ వేసే పరిస్థితి. ఇటువంటి పని చేయగలిగాం కాబట్టే సంవత్సరానికి వేల కోట్ల రూపాయలు డ్రా చేసుకోగలుగుతున్నాం. ఖర్చు పెట్టగలుగుతున్నాం. ఈ విధంగా చేసుకోగలిగాం కాబట్టే జాతీయ ఉపాధి హామీ పథకం గురించి భారతదేశంలో అత్యంత బాగా జరిగే పథకం అంటున్నాం. ఇదేదో కేవలం కాంట్రాక్టర్లకో లేకపోతే మిషన్ల ద్వారా పనులు చేయించి, మేము చేశామని చెప్పడం కోసమో కాకుండా పారదర్శకంగా పని చేస్తున్నాం. నాకు సరిగా గుర్తు లేదు కాని, దాదాపు 23 లేక 24 లక్షల మంది ఈ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్నారు. పని చేసే ప్రతి మనిషికి ఇండివిడ్యువల్‌గా మస్టర్ రోల్ ప్రకారం వారికి సంబంధించిన కూలీ వారి బ్యాంక్ ఎకౌంటులో కానీ పోస్టు ఆఫీసు ఎకౌంటులో గాని జమ చేయబడుతుంది.

ఇంతకు ముందు ఎపుడైనా ఇలా జరిగిందా? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు కూడా సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం పనికి ఆహార పథకం కింద రూ.3 వేల కోట్ల విలువైన బియ్యం పంపితే కొంతమంది పందికొక్కుల్లా భోజనం చేసిన పరిస్థితి మనవి చేస్తున్నాను. కాకి నాడ పోర్టు నుంచి విదేశాలకు ఎగుమతి అయిన బియ్యం గురించి మనవి చేస్తున్నాను. లారీల, లారీల బియ్యం కోసం డ్రాఫ్టులు వస్తే ఆ డ్రాఫ్టులను అసెంబ్లీలో మేము ప్రదర్శించిన విషయం మనవి చేస్తున్నా. ఎక్కడైనా రైసు మిల్లుల్లో వరి ధాన్యం బియ్యం అయ్యే పరిస్థితి చూశాం గానీ, ఇంతకు ముందు ప్రభు త్వంలో రైసు మిల్లులో బియ్యం ధాన్యం అయ్యే పరిస్థితి చూశాం.

మ. 12.10

ఆ విధమైన పరిస్థితి ఇప్పుడు ఎక్కడైనా ఉందా అని అడుగుతున్నాను. ఏ ఒక్క చోటైనా పార దర్శకంగా జరగకపోతే, నిర్దయగా చర్య తీసుకొనే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : ఎవర్నైనా అరెస్ట్ చేశారా.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఊరుకోవయ్యా, ఊరుకో. మధ్యలో ఎందుకు డిస్టర్బ్ చేస్తారు. Mr. Revanth do you know సక్సెస్ స్టోరీస్ మీరు వినడానికే ఎందుకు భయపడతారు. ఈ రోజు దేశం మొత్తం పొగుడుతోంది. ఈ రోజు ఎంతా పారదర్శకతతో ఈ వ్యవహారం జరుగుతోందంటే .... సోషల్ ఆడిట్ జరుగుతోంది. ఆ ప్రాంతాలకు సంబంధించిన వాలెంటరీ సంస్థలతో, అధికారులతో గ్రామాలకు వెళ్లి ప్రజాప్రతినిధులతో వెళ్లి ప్రతి గ్రామంలో జరిగిన పని ఏమిటి, చేసిన పని ఏమిటి, మనుషుల పేర్లు, మస్టర్ రోల్స్ గ్రామసభల ముందు చదువుతున్నాము. ఎక్కడైనా పొరపాటు జరిగితే వెంటనే చర్య తీసుకొనే ఏర్పాట్లు చేస్తున్నాము. దాదాపు అరవై రెండు లక్షల రూపాయల సొమ్ము పొర పాటుగా పేమెంట్ అయ్యాయని, మళ్లీ ఆ పేమెంట్ చేసిన వారి దగ్గర నుండి రికవరీ చేయడం జరిగింది. ఇటువంటిది ఇంతకు ముందెప్పుడైనా జరిగిందా. అత్యంత పారదర్శకత అనేది ఇంతకంటే ఎక్కడైనా ఉంటుందా.

(అంతరాయం)

ఊరుకోవయ్యా తప్పనిసరిగా ఇంతకు ముందున్న పరిస్థితికి ఇప్పటి పరిస్థితికి తేడా చూడండి. ప్రతిదీ కంప్యూటర్‌లో ఆన్‌లైన్‌లో ఉన్నాయి. 24 లక్షల మంది పేర్లు ఉన్నాయి. ఇది పారదర్శకత. పారదర్శకత గురించి మళ్లీ మాట్లాడదాం. ప్రస్తుతానికి ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఆర్థికాభివృద్ధి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పాలసీలతో ఆర్థికాభివృద్ధి, దానితోబాటు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మేలుతో ఆర్థికాభివృద్ధి, వాటన్నిటికి తోడు భగవంతుని దయ ఇవన్నీ కలిసే 10.3 crores గ్రోత్‌రేటు ఉంది.

అధ్యక్షా, ఎప్పుడైన కొంత మంది కాలం అంత బాగుంటుందిట. డాక్టర్ మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడాల్సి వస్తే such a కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు అలాగే ఉంటాయి. తరువాత మన్మోహన్ అదృష్టం కొద్ది పి.వి.నర్శింహారావు గారి దగ్గర ఫైనాన్స్ మినిస్టర్‌గా పనిచేయడానికి అవకాశం వచ్చింది. పి.వి. నర్శింహారావు గారు ప్రధాన మంత్రిగా ఉండగా మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రిగా ఉండగా, 8 వ పంచవర్ష ప్రణాళికలో, అధికారం చివరి మూడు సంవత్సరాల్లో, దేశానికి సంబంధించిన పెరుగుదల రేటు దాదాపు ఏడు శాతం వచ్చింది. అదేమిటోగానీ, వారు అధికారం నుండి దిగిపోయిన తరువాత, మళ్లీ అది ఐదు శాతానికి తగ్గింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పి.వి.నర్శింహారావు గారి తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో మానిటరింగ్ పాలసీ, ఆర్థిక విధానాలు ఏమిటి? నాలుగు సంవత్సరాలుగా మేము కూడా అధికారంలో ఉన్నాము. ఒక ప్రభుత్వం ఒక ఫోకస్‌గా ఈ పని చేయాలని చెప్పి, ఆలోచన చేసినప్పుడు ఆ పని చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అవకాశలు ఎంత గొప్పగా ఉంటాయంటే , పేద వారికి మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉండాలి, కమిట్‌మెంట్ ఉండాలి. Where there is a will there is a way ఆ విధమైన ఆలోచన ఉండి, ఆ కమిట్ మెంట్ ఉంటే తప్పకుండా మేలు చేయాలని అనుకొన్నప్పుడు we have got so many advantages. We want bureaucracy, it can respond to any kind of situation. ఆంధ్ర ప్రదేశ్ లాంటి రాష్ట్రానికి బ్రహ్మాండమైన బ్యూరోక్రసి ఉంది. వరదలు కానీయండి, కరువు కానీయండి, అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించిన ఇబ్బందులు ఏర్పడినప్పుడు, పెద్ద పెద్ద కార్యక్రమాలను చేపట్టినప్పుడు, వారి సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. హౌసింగ్, ఇరిగేషన్ లాంటి పెద్ద పెద్ద ప్రోగ్రామ్స్ మొదలు పెడదామని అనుకొన్నప్పుడు, అంత పెద్ద కార్యక్రమాలు చేయగల్గుతామా అన్న

అనుమానం వచ్చింది. Yes, because of bureaucracy because of commitment, because of strong will of the Government, we are able to do. ఆ విధంగా చేయగలి గాము. కాబట్టే నాకు అనిపిస్తున్నది. రాష్ట్రానికి సంబంధించిన స్థూల ఉత్పత్తులు పెరిగాయంటే, రాష్ట్ర ప్రభుత్వం ఎంత మేలు చేసిందో దయచేసి గమనించండి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి సొంత వన రులు, సొంత ఆదాయం 2003-04 సంవత్సరంలో కేవలం 28 వేల తేడాగా ఉంది. తెలుగుదేశం ప్రభుత్వానికి అది చివరి సంవత్సరం. ఈ నడుస్తున్న సంవత్సరంలో 54 వేల కోట్ల ఆదాయం వస్తుందని అనుకొన్నాము. మార్చ్ ఆఖరు నాటికి 56,400 కోట్లు వచ్చే పరిస్థితి వచ్చింది. అనుకొన్న దాని కంటే మరొక 2400 కోట్ల రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆదాయాలు వస్తు న్నాయి. ఇవన్నీ ఎట్లా వస్తున్నాయి? కొత్తగా ఒక్క పైసా పన్ను కూడా వేయలేదే?

శ్రీ పి. యాదగిరి : భూములు అమ్ముతున్నారు కదా.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఆ విషయానికి కూడా వస్తాను. ఔను భూములు అమ్ముతున్నాం. అక్కడేదో నలుగురు ఆటగాళ్లు ఏదో ప్లే గ్రౌండ్‌లు కట్టాలని , ప్లే గ్రౌండ్స్ కట్టారు. ప్లేగ్రౌండ్, స్టేడియం కట్టడానికి హైదరాబాద్ దగ్గర 900 ఎకరాలు కూటికి నీళ్లకు రూ.25 వేల కు, 50 వేలకు ఎకరం చొప్పున అమ్మారుకదయ్యా.

(ట్రెజరీ బెంచీల వారు షేమ్ షేమ్ అంటూ నినాదాలు చేశారు)

మేము అమ్ముతున్నాం కానీ, ఏ ఒక్క చోట కాస్ట్లీ భూములు, హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న భూములను, పారదర్శకంగా టెండర్ల ద్వారా, బిడ్స్ ద్వారా ఓపెన్‌గా, బహిరంగా వేలంద్వారా అమ్ముతు న్నాము. పనికి రాకుండా ఉన్న ఆస్థులను, కాపాడుకోలేని ఆస్థులు ఉంటే, వాటిని ఎప్పుడు ఎవరు ఆక్ర మించుకొంటారో తెలియదు. ప్రభుత్వానికి సంబంధించి, వందలకొలది ఎకరాలు పెద్ద వారు, చిన్న వారు ఆక్రమించుకొంటున్నారు. పెద్ద పెద్ద ఇంజనిరింగ్ కాలేజీలు కట్టుకొన్నారు. కొంత మంది రకర కాలుగా వాడుకొన్నారు. పేద వారి పేరుచెప్పి, కబ్జాలకు గురిచేసి, పేదవారి పేరుతో గుడిసెలు వేయించి, పెద్ద పెద్ద ప్లాట్లు చేసుకొన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. వాటిపైన సినిమాస్టూడియోలు వెలిశాయి. అటువంటి, ప్రభుత్వానికి సంబంధించిన భూములు, ప్రభుత్వం రక్షించుకోలేని పరిస్థితుల్లో, అవి పారద ర్శకంగా, వాటిని వేలంలో అమ్మి, సంవత్సరానికి 25 లక్షల ఇళ్లు కడుతుంటే, 'ఎవడికేమైనా నష్టమా' అని అడుగుతున్నాను నేను . 'ఎవరికైనా నొప్పా' అని అడుగుతున్నాను నేను.

(ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు )

I am sorry.

మిస్టర్ ఛైర్మన్ : కొద్దిగా మిమ్మల్ని డైవర్ట్ చేస్తారు. డైవర్ట్ కావద్దని చెపుతున్నాను. ఆ ఫ్లో లేకుండా చేయాలని వారు అలా చేస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఆ విధంగా అదనంగా ఆదాయం వస్తున్నది. కాబట్టి, అన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నాము. ఒకవైపు అస్థులు క్రియేట్ చేశాము. మా పాలసీ, మా తొబాటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ అదనంగా ఆదాయం, సంపద వస్తోంది. ఈ సంపద

వస్తోంది కాబట్టి దీనిని వాడుకోగల్గుతున్నాము. కాబట్టే, ఒకవైపు కావాల్సిన అభివృద్ధి చేసుకొంటూ, అభివృద్ధితోబాటు సంక్షేమంలో కూడా... ప్రతి చోట సంక్షేమానికి సంబంధించి, మొదటి రెండు సంవత్సరాల్లో అనుకొన్నంత చే చేయలేకపోయాము. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం సంక్షేమానికి సంబంధించి, అన్ని పనులు చేస్తున్నాము. పేద వారికి సబంధించి, చేయాలని అనుకొన్న పనులన్ని చేస్తున్నామని మనవి చేస్తున్నాను. మా పరిపాలనలోనూ, తెలుగుదేశం పరిపాలనలోనూ ఉన్న తాడాను దయచేసి గమనించండి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం, రాష్ట్రానికి సంబంధించిన ఖర్చులకు సరిపోలేదు.

మ. 12.20

రెవెన్యూ ఆదాయం ఖర్చులకు సరిపోలేదు. అప్పులు తీసుకు వస్తున్నది కూడా రెవిన్యూ ఖర్చులకు సరిపోక, రొటీన్ ఖర్చులకు అధికారంలో ఉన్న వారు స్నో రాసుకోవడానికి, పౌడరు వేసుకోవడాని ఖర్చుపెట్టుకుని, అధికారంలో ఉన్న 9 సంవత్సరాలూ ఖర్చు పెట్టుకున్నారు. దాదాపు రూ. 22 వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ వచ్చింది. ప్రతి సంవత్సరానికి రూ. 2 వేల కోట్లు, రూ. 3 వేల కోట్లు అప్పుగా తీసుకు వచ్చి, దానిని దేశాభివృద్ధికి ఖర్చుపెట్ట లేక కేవలం స్నో రాసుకోవడానికి, పౌడరు రాసుకోవడానికి మాత్రమే ఖర్చు పెట్టుకున్నారు. లేదా వారు టౌన్స్‌కి వెళ్లి అవార్డు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేశారా? లేదు. ప్రపంచంలోని డ్రీం క్యాబినెట్‌లో మెంబర్‌షిప్ తెచ్చుకునే ప్రయత్నం చేశారు. వివిధ అవార్డులు ఎక్కడెక్కడి నుంచి వస్తాయో ఆ విషయంపై నిజంగా పరుగులెత్తారు. కాని రాష్ట్ర ప్రజలకు మటుకు ఎటువంటి రివార్డులు రాలేదు. వారు చేసిన అప్పుల వలన గానీ, వారు చేసిన పాలసీల వల్ల గాని వారికైతే అవార్డులు, డ్రీం క్యాబినెట్ మెంబర్‌షిప్స్ వచ్చాయి గానీ ప్రజలకు ఏమీ రాలేదు.

ఈ రోజు ఈ 10 శాతం గ్రోత్ రేట్ కి సంబంధించి పొరపాటున, ఇప్పుడు ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే, చంద్రబాబు నాయుడుగారే ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఎంత పెద్ద హైక్ వచ్చేదో? మేం ఇప్పుడు 10 శాతం అభివృద్ధి చెందుతూ ఉంటే , ఒక పేపర్లో కూడా బ్యానర్ రాలేదు. కాని, on the other hand పేపర్లలొ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక విధానం బాగుండేదని చెప్పించడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో అంటే 2003-04 సంవత్సరంలో గ్రోత్ రేట్ 9.27 శాతం ఉంది. తెలుగు దేశం అధికారంలో ఉన్న చివరి సంవత్సరం తర్వాత కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత 6.96 శాతం అయింది. తర్వాత 8.72 శాతం వచ్చింది, ఆ తర్వాత 8.85 శాతం వచ్చింది అనే విషయాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం 10.37 శాతం వచ్చే పరిస్థితులు ఉన్నాయి. కానీ ఏమవుతుందో ఏమో తెలియదు. అది ఆఖరికిగానీ తెలియదు అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అధ్యక్షా, 2003-04 సంవత్సరానికి సంబంధించి 9.27 శాతం గ్రోత్ రేట్ వచ్చింది. అంటే ఎలా వచ్చింది? ఆ ఒక్క సంవత్సరానికి మాత్రమే తీసుకుంటే ఎలా? అది న్యాయమా? అంతకు ముందు సంవత్సరం 3.26 శాతం గ్రోత్ రేట్ ఉంది. ఎక్కడైనా గ్రోత్ రేట్ ఎలా లెక్క వస్తుంది అధ్యక్షా? గ్రోత్‌రేట్ ఇంత రేటు వ చ్చిందంటే 5 సంవత్సరాలకు సంబంధించి సగటు గ్రోత్

రేట్ అంటారు. లేకపోతే ఒకరి పరిపాలనలో ఫలానా తెలుగుదేశం పరిపాలనలో అనో, 10 సంవత్సరాల ఫలానా వారి పరిపాలనలోఅనో , తెలుగుదేశం ప్రభుత్వానికి ముందు అనో, అంతకు ముందు 5 సంవత్సరాల కాంగ్రెసు పార్టీ పరిపాలనలోఉంది. ఇవన్నీ చెబుతాను. కాని ఈ రాష్ట్రానికి సంబంధించిన అత్యంత సర్క్యులేషన్ ఉన్న పేపర్లు వారికి కనపడవు. 2002-03 సంవత్సరంలో 3.2 శాతం గ్రోత్ రేట్ వారికి కనపడదు. కానీ 2003-04 లో 9.2 శాతం గ్రోత్ రేట్ ఉండేది. లెక్క చూసుకుంటే రెండు సంవత్సరాలకు కలిపి సగటు లెక్క చూసుకోవాలి. అలాగే ఇది ఇంతకు ముందు ఒక సంవత్సరంలో 1998-99 సంవత్సరం అనుకుంటే అప్పుడు కూడా తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ సంవత్సరం గ్రోత్ రేట్ 12.17 శాతం అంటె నేను ఇంతకు ముందు చెప్పాను, డబుల్ డిజిట్ గ్రోత్ రేట్ 10 శాతం గురించి ఇంతసేపూ నేను డబుల్ గ్రోత్ రేట్ అని ఇంత గొప్పగా చెప్పాను. కానీ అంతకంటే గొప్పగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంతకంటే ఎక్కువ వచ్చింది. అంటే 12.17 శాతం వచ్చింది. కానీ అంతకు ముందు సంవత్సరం 1997-98 లో మైనస్ 1.73 గ్రోత్ రేట్ వచ్చింది. అంటే ఆ రెండు సంవత్సరాల సగటు గ్రోత్ రేట్ తీసుకుంటే 12.17 శాతం ప్లస్ మైనస్ 1.73 శాతం అంటే 10.44 శాతం వస్తుంది. ఆ 10.44 శాతాన్ని by 2 చేస్తే, 5.22 శాతం వస్తుంది. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలో 10 సంవత్సరాలు అంటే 1994 నుంచి 2003-04 వరకూ సగటు 5.85 వచ్చింది. ప్రధాన పత్రికలలో ఇంకొకటి రాశారు. ఉత్తర ప్రదేశ్‌లో సంక్షేమానికి సంబంధించి ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టారని.

( అంతరాయం)

తెలుగుదేశం పార్టీ అధికారం పోయినపుడు మీకెంత బాధగా వుందో నాకు తెలియదు గాని, వాళ్లకు మీకంటే ఎక్కువ బాధ వుంది నాయనా. కనీసం కౌన్సిల్‌లో అయినా తెలుగుదేశం పార్టీ సభ్యులు వచ్చారు. హేపీగా ఉన్నారు. మీ ఇష్టం వచ్చిన పేరామీటర్సు తీసుకుంటే, రాష్ట్రానికి సంబంధించి తెలుగులో కొలమానం లేక ప్రామాణికాలు అంటారు కాబోలు. దాని ఎక్స్‌పెండిచర్ లెక్క, రాష్ట్రానికి సంబంధించిన సర్వతోముఖాభివృద్ధి జనరల్‌గా ప్లాన్, నాన్‌ప్లానుగా డివైడ్ చేస్తారు. నాన్‌ప్లానులో రొటీన్‌గా జరిగే ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులకు ఇచ్చే జీతాలు, పెన్షన్సు, లోన్ రీపేమెంట్సు, లోన్సుకు సంబంధించి ఇంట్రెస్టు, maintenance of existing assets of Govt. లేకపోతే జరుగుతున్న మామూలు పనులకు సంబంధించి, నాన్ ప్లాను, ప్లాను అంటే కొత్తవి. ఇరిగేషను ప్రాజెక్టులకు సంబంధించి, పెట్టేవి, రోడ్లపైన పెట్టేవి, స్కూలు బిల్డింగ్సు పైన పెట్టేవి క్యాపిటల్ ఎసెట్స్. అవే కాకుండా సోషల్ పేరామీటర్సు ఇంప్రూవ్ చేయడానికి, సోషల్ ఇండస్ట్రీస్‌ను పెంచడానికి కొత్తగా విద్య నిమిత్తం రిక్రూట్‌మెంట్సు చేసుకుంటే, టీచర్సును రిక్రూట్ చేసుకుంటే, వాటికి సంబంధించినవి, లేదా ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలు ఏమైనా ఉంటే, ఇప్పుడు ఆరోగ్యశ్రీ కొత్తగా వచ్చింది. ఇటువంటి పథకాలకు సంబంధించిన ప్రోగ్రామ్సు ప్లానులో ఉంటాయి. ఏదైనా కొత్త హ్యూమన్ డెవలప్‌మెంటు ఇండస్ట్రీస్ జనరేషనుకు సంబంధించిన పెరుగుదలకు, లేదా క్యాపిటల్ ఎసెట్స్‌కు ఉపయోగపడేవన్నీ ప్లాను ఎక్స్‌పెండిచర్ అంటారు. ఆ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఏ ఒక్క రాష్ట్రానికైనా కూడా అభివృద్ధి సూచికగా లెక్క వస్తుంది. ముఖ్యంగా అత్యంత ప్రధాన అభివృద్ధి సూచిక లాగా చూసుకుంటారు. ఈ సంవత్సరం గాని, అంతకు ముందు సంవత్సరం గాని మేము అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాల తర్వాత ప్రస్తుతం జరుగుతున్న, ఈ రెండు సంవత్సరాలలో భారతదేశానికి సంబంధించిన అత్యంత పెద్ద ప్రణాళిక మన రాష్ట్రానికి సంబంధించింది.

మన కంటే పెద్ద రాష్ట్రాలు, గొప్ప రాష్ట్రాలు ఉన్నాయి. మన రాష్ట్రానికి సంబంధించిన ప్లాను రూ. 32,973 కోట్లు. అయితే మన తర్వాత ఉత్తర ప్రదేశ్‌కు రూ.30,777 కోట్లు. ఉత్తర ప్రదేశ్ కంటే మనకు రూ. 2,200 కోట్లు ప్లాను బడ్జెట్ ఎక్కువ. ఆంధ్రప్రదేశ్ జనాభా 8.22 కోట్లు అయితే, ఉత్తర ప్రదేశ్ 16.5 కోట్లు. మనకంటే రెట్టింపు జనాభా ఆ రాష్ట్రంలో ఉంది. కాని మన కంటే, రూ. 2,200 కోట్లు ప్రణాళిక తక్కువలో ఉంది. ఇక మహారాష్ట్ర సంగతి మొదటి నుంచి అందరకూ తెలిసిందే. అది చాలా ధనవంతమైన రాష్ట్రం. పెద్ద రాష్ట్రం కూడా. జనాభా 10.5 కోట్లు. వారికి 48 పార్లమెంటు సీట్లు ఉన్నాయి. మనకి 42 ఉన్నాయి. అయినా వారికి సంబంధించిన ప్లాను రూ. 20,777 కోట్లు. కర్ణాటకకు రూ. 17,000 కోట్లు. గుజరాత్‌కు రూ.14,000 కోట్లు. తమిళనాడుకు రూ. 16,000 కోట్లు. పశ్చిమ బెంగాల్ రూ. 10,953 కోట్లు.

ప్లాను డెవలప్‌మెంటు ఎక్స్‌పెండిచర్ ప్లానుకు సంబంధించి ఇంకా కొన్ని ఫిగర్సు చెబుతాను. All these quotations are from the Reserve Bank of India Document in which they have analyzed the budget of 2007-08 బడ్జెటులో ఎనాలిసిస్ ఆఫ్ పెర్‌క్యాపిటా ఇన్‌కం అంటే ఒక్కొక్క మనిషిపై రాష్ట్రం లోని జనాభాలో అందరిపైన అప్పు ఉంటుంది. మనం కట్టే వడ్డీ కూడా ఉంటుంది. అలాగే మనకు సంబంధించిన అభివృద్ధి కూడా అందరిపైనా ఉంటుంది. ఈ పెర్‌క్యాపిటా సగటున ఒక మనిషిపై మన రాష్ట్రానికి సంబంధించిన మొత్తం ప్రణాళిక రూ. 32,973 కోట్లు అయితే, జరుగుతున్న సంవత్సరం వచ్చే సంవత్సరానికి రూ. 48,000 కోట్లు అవుతుంది. ఈ సంవత్సరం అలాగే పెర్‌క్యాపిటా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మన రాష్ట్రానికి సంబంధించి రూ. 4,327 కోట్లు. మన తర్వాతి స్థానంలో కర్ణాటక ఉంది. అక్కడ రూ. 3,268 కోట్లు. దాని తర్వాతి స్థానంలో తమిళనాడు. అక్కడ రూ. 2,648 కోట్లు. దాని తర్వాతి స్థానంలో మహరాష్ట్ర రూ. 2,146 కోట్లు ఉంది. గుజరాత్‌లో రూ. 2,848 కోట్లు. ఉత్తర ప్రదేశ్‌లో రూ. 1,853 కోట్లు ఉంది. పశ్చిమ బెంగాల్‌లో రూ. 1,367 కోట్లు. డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ ప్లానుతో బాటు ఇంకా కొన్ని ఐటెమ్సు వస్తాయి.

మ.12.30

ఆంధ్ర ప్రదేశ్‌కు సంబధించి డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ రు.53,933 కోట్లు. తరువాత స్థానంలో డెవలప్‌మెంట్‌లో మనకంటే ఉత్తర ప్రదేశ్ పెద్దదిగా ఉంది. ఉత్తర ప్రదేశ్ రు.56,351 కోట్లు. మనకు సబంధించిన డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ రు.53,933 కోట్లు. తరువాత స్థానంలో మహారాష్ట్ర ఉంది రు.48,813 కోట్లు. పర్‌క్యాపిటా తీసుకుంటే, మనం నెంబర్ ఒన్ స్థానంలో ఉన్నాం రు.7,078 కోట్లు. తరువాత స్థానం కర్నాటక రు.6,382 కోట్లు. తరువాత స్థానం తమిళనాడు రు.5,396 కోట్లు. తరువాత స్థానం మహారాష్ట్రా రు.5,043 కోట్లు. ఉత్తర ప్రదేశ్ ఇవ్వన్నీ చాలా తక్కువలో ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ రు. 3,393 కోట్లు, వెస్ట్ బెంగాల్ రు. 2,854 కోట్లు. అట్లాగే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ తీసుకుటే, మన రాష్ట్రం రు. 23,214 కోట్లు. మన తరువాత ఉన్నది ఉత్తర ప్రదేశ్ రూ. 21,540 కోట్లు. తరువాత స్థానం తమిళనాడు రు. 11,361 కోట్లు. తరువాత స్థానం గుజరాత్ రు. 10,418 కోట్లు. తరువాత స్థానం కర్నాటక రు. 9,980 కోట్లు. తరువాత స్థానం వెస్ట్‌బెంగాల్ రు.8,924 కోట్లు. ఇక పర్ క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పరంగా మనమే నెంబర్ ఒన్. ఇక పర్‌క్యాపిటాకి వస్తే మనది రు.3,046. తరువాత స్థానం గుజరాత్ రు.2,059. తరువాత స్థానం కర్నాటక రు.1,890. తరువాత స్థానం తమిళనాడు రు.1,821.

తరువాత ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్ ఇవన్నీ చాలా తక్కువలో ఉంటాయి. రు.1,297 ఉత్తర ప్రదేశ్, రూ.1,114 వెస్ట్ బెంగాల్. ఇక సోషల్ సెక్టార్ ఎక్స్‌పెండీచర్ విషయంలో. కేవలం మీరు ఇరిగేషన్ ప్రాజెక్టుల పైనే ఖర్చు పెడుతున్నారు. సోషల్ సెక్టార్‌ను పట్టించుకోవడం లేదు. రైతుల గురించి పట్టించుకుంటే సరిపోతుందా. షెడ్యూల్డు కులాల సంగతి ఏమిటి, షెడ్యూల్డు తెగల సంగతి ఏమిటి, వెనుకబడిన కులాల, మైనారిటీల సంగతి ఏమిటి అని కొన్ని విమర్శలు మా పైన వచ్చాయి. దాని గురించి మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సోషల్ సెక్టర్ ఎక్స్‌పెండీచర్. ఆంధ్ర ప్రదేశ్‌లో రు. 28,247 మన కంటే ఎక్కువగా రెండు రాష్ట్రాలు ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ రు. 31,643, ఇదే నేను చెప్పానే ఇంతకుముందు ఒక ప్రధానమైన పేపర్లో పెద్దగా వచ్చిందని. ఒక రాష్ట్రంలో మన కంటే చాలా ఎక్కువగా సోషల్ సెక్టార్ ఉందని. దాని తరువాత స్థానం మహారాష్ట్ర రు. 31,307. మనదేమే రు. 28,247 వేల కోట్లు. ఇక వెస్ట్‌బెంగాల్‌కి వస్తే, మనంత రాష్ట్రం రు. 16,404 కోట్లు. ఇక పర్‌క్యాపిటా వస్తే, ఇక్కడ కూడా మనం నెంబర్ వన్‌లో ఉన్నాం. నెంబర్ వన్‌లో మన సోషల్ సెక్టార్ ఎక్స్‌పెండీచర్ రు. 3,707 పర్ హెడ్. మన తరువాత స్థానం కర్నాటక రు. 3,641. తరువాత స్థానం తమిళనాడు రు. 3,401. తరువాత స్థానం మహారాష్ట్ర రు. 3,234. ఇక ఉత్తర ప్రదేశ్, వెస్ట్‌బెంగాల్ షరా మామూలే. ఉత్తర ప్రదేశ్ రు. 1,905 వెస్ట్‌బెంగాల్ రు.2,048. ఈవెన్ అప్పుల విషయంలో కూడా. అప్పులు చేస్తున్నారు విపరీతంగా అని మాట్లాడుతున్నారు. అప్పులు చేయడం తప్పు కాదు. అప్పులకు సంబంధించి మనం ఆస్తులను ఏర్పాటు చేసుకుంటున్నామా లేదా అనేది. ప్రపంచ దేశాలలో అమెరికాకు ఉన్నంత అప్పులు ఏ ఒక్క ఇతర దేశానికి లేవు. Some 30 Trillion dollars అప్పులు అనుకుంటా, అది కాలుక్యులేట్ చేయాలంటే కూడా మైండ్ బోయిలింగ్ ఫిగర్. అంత పెద్ద అప్పు ఉంది అమెరికాకు. కాని, దానికి సంబంధించిన ఆస్తులు అంతకంటే ఎక్కువగా ఉన్నాయి. ఆస్తులు అప్పులకు సంబంధించిన విషయాలు కొంత మాట్లాడితే. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరం వరకు. లేదు అంతకు ముందు కాంగ్రెస్ పార్టీకి వద్దాం. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరం వరకు. అంటే 31.03.1994 వ సంవత్సరం వరకు కూడా ఆస్తులు అప్పుల కంటే ఎక్కువగా ఉన్నాయి. 101:100 ఆస్తుల, అప్పుల నిష్పత్తి. అది నేను ఇంతకు ముందు చెప్పానే, రు. 22 వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ వచ్చిందని. తీసుకువచ్చిన డబ్బు ఆస్తులకు కాకుండా స్నో రాసుకోవడానికి, పౌడర్ రాసుకోవడానకి కర్చు పెట్టారు. దాని వల్లే వారు అధికారంలో ఉన్న చివరి సంవత్సర వరకు ఆస్తులు 63 శాతం ఉన్నాయి, అప్పులు 100 ఉన్నాయి. మళ్లీ మనం వచ్చిన తరువాత ఇప్పుడు కొంత పెరగేదానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ సంవత్సరాంతానికి దాదాపు 73 నుండి 75 శాతం వరకు ఆస్తులు పెంచుకోగలుగుతాం. అప్పులు వంద ఉన్నా. ఇంతకుముందు కంటే, పరిస్థితి చాలా బెటర్‌గా ఉంటుంది. ఆ విధంగా, అప్పులు లెక్కలోకి తీసుకుంటే, మన రాష్ట్రానికి సంబంధించిన అప్పులు రు. 1,19,925 కోట్లు ఈ మార్చి ఎండింగ్ వరకు 2008 బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం. వీటిల్లో డైరెక్ట్ అప్పులు, ప్లస్ మనం ఇచ్చిన గ్యారెంటీసు అన్నీ కలిపి. కాని మనకంటే ఎక్కువ అప్పులున్న రాష్ట్రాలు. మహారాష్ట్ర రు.1,75,090 కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ.1,34,786 కోట్లు మనకంటే ఎక్కువగా అప్పులున్న రాష్ట్రాలు మహారాష్ట్ర రు.1,75,090 కోట్లు, పశ్చిమ బెంగాల్ రు.1,34,786 కోట్లు మన రాష్ట్రం రూ.1,19,925 కోట్లు. కాని పర్ క్యాపిటా విషయానికి వస్తే అధ్యక్షా. మన రాష్ట్రానికి సంబంధించిన అప్పులు రు.15,735 కోట్లు. మన కంటే ఎక్కువ అప్పులున్న రాష్ట్రాలు పర్‌క్యాపిటాలో గుజరాత్‌కు రు.18,849 కోట్లు

వుంది. మహారాష్ట్రకు రు.18,888 కోట్లుంది. తమిళనాడుకు మనకంటే కొంచెం తక్కువ రు.12,263 కోట్లుది. మళ్లీ పశ్చిమ బెంగాల్‌కు మనకంటే ఎక్కువే రు.16,827 వుంది. కాని అప్పులు ఎంత ఉన్నాయనే దాని కంటే. ప్రతి సంవత్సరానికి సంబంధించిన. ఇంట్రెస్ట్ పేమెంట్స్ ఎంత ఉంటాయనేది. మనకున్న అప్పులున్నా కూడా, పర్‌క్యాపిటా లెక్క తీసుకుంటే మనకేమి పెద్ద ఎక్కువేమి లేవు. మనకంటే, ఎక్కువ ఉన్న రాష్ట్రాలు వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్ ఇటువంటి రాష్ట్రాలన్నీ ఉన్నాయి. కాని అప్పుల సర్వీసింగ్ విషయానికి వస్తే, అంటే అప్పులు తీసుకోవడం కూడా ఎంత జాగ్రత్తగా తీసుకుంటున్నామో. గడిచిన మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని. మన రాష్ట్రానికి ఉన్న రేటింగ్స్ వాడుకొని, మన రాష్ట్రానికి ఉన్న ఆర్థిమైన స్థిరత్వాన్ని ప్రొజెక్ట్ చేసుకొని. అంతకు ముందు ఏదైనా హైయర్ రేట్స్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఉన్నా పే ఆఫ్ చేసి. తక్కువ రేట్లకు ఇంట్రెస్ట్‌కు తీసుకొచ్చుకొని. ఆఖరికి ఇవ్వాళ ఉన్న పరిస్థితి ఏమిటంటే. మన రాష్ట్రానికి సంబంధించి ఉన్న అప్పులకు స్థూలంగా మనం కట్టే వడ్డీ సంవత్సరాని రు.8,629 కోట్లైతే. మహారాష్ట్ర రు. 12,114 కోట్లు కడుతుంది. పశ్చిమ బెంగాల్ రు. 11,485 కోట్లు కడుతుంది. ఉత్తర ప్రదేశ్ రు. 11,061 కోట్లు కడుతుంది. పర్‌క్యాపిటా ప్రకారం లెక్కేసుకున్నా ఆంధ్ర ప్రదేశ్‌కు కట్టేది సంవత్సరానికి రు. 657 మట్టుకే. రాష్ట్రానికి సంబంధించిన పర్‌క్యాపిటా ఇన్‌కం అబౌట్ రు. 34 వేలు ఉంటుంది. ఈ రు.34 వేల పర్‌క్యాపిటా ఇన్‌కంలో, పర్‌క్యాపిటా ఇంట్రెస్ట్ పేమెంట్స్ రు.667 మాత్రమే, very very safe ఏమాత్రం ఇబ్బందులలో లేము. మన కంటే ఎక్కువ వడ్డీలు కడుతున్న రాష్ట్రాలు గుజరాత్ రు. 1494 కడుతుంది.

మ.12.40

చారిత్రక రాష్ట్రాలు ఉన్నాయి . పెద్ద పెద రాష్ట్రాల గురించి ,చెబుతున్నాను . మహరాష్ట్ర రూ. 11,043 కడుతోంది, కేరళ 14,088 రూపాయలు కడుతోంది, పంజాబ్, రూ. 1,481 కడుతోంది, పశ్చిమ బెంగాళ్ రూ. 1,377 కడుతోంది, మనం కడుతున్నది 657 మాత్రమే. ఆ విధంగా చూసినా కూడా we are not in the back stage. ఇక రాష్ట్రానికి సంబంధించిన స్వంత వనరులు మనం చాలా బాగున్నాం . I do'nt make to repeat again. మొత్తం మీద అప్పులుండటం తప్పు కాదు కానీ ఆ అప్పులు దేని కోసం వాడుతున్నామనే విషయాన్ని చూస్తే మనం ఒక్కొక్కచోట ఎంత బాగా చేశామంటే 2006-2007 పోయిన సంవత్సరం రెండువేల కోట్ల రూపాయలకు పైగా రెవిన్యూ సర్‌ప్లస్‌లో ఉన్నాం . కాబట్టి పోయిన సంవత్సరానికి సంబంధించిన అస్సెట్, లయబిలిటీలను ఒక ఎక్స్‌క్లూజివ్‌గా పోయిన సంవత్సరాన్ని చూస్తే ఆస్తులు 166 శాతం పెరిగాయి, అప్పులు వంద శాతం పెరిగాయి. ఆ విధంగా పెంచుకోగల్గుతున్నాం కాబట్టే తెలుగుదేశం పార్టీ అధికారంలోనుంచి పోయేసరికి ఉన్న 63:100 (అంటే ఆస్తులు 63, అప్పులు 100) ఇవ్వాళ 73-75కి వచ్చేస్తుంది(ఆస్తులు, అప్పులు) క్యూమిలేటివ్ ఎఫెక్ట్ . ఇదేదో మేం వచ్చిన తర్వాత మా పీరియడ్‌లో అయినది కాదు. మా పీరియడ్ వరకు చూసుకుంటే మేం ఇంకా సర్‌ప్లస్‌లో ఉన్నాం . I think 104:100. ఈ నాలుగు సంవత్సరాల వరకు లెక్క వేసుకుంటే మేం వచ్చిన తర్వాత 104 ఆస్తులు పెరిగాయి, వంద అప్పులు పెరిగాయి. ఏవిధంగానూ in every possible way, our performance had been extremely good in any para meters. ఏ కొలమానం ప్రకారం గానీ ఏ కొలబద్ద ప్రకారం గానీ we are doing quite well అనే విషయాన్ని మనవి చేస్తున్నాను . ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఇన్ని రకాలుగా అభివృద్ధి పథంలో పోగల్గుతున్నాం కాబట్టే

మేము ధైర్యంగా నిలబడి మీ ముందు మనవి చేయగల్గుతున్నాం కానీ ఈ రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి, మరో సంవత్సరంలో ఎన్నికలు ఉంటాయి కాబట్టి ఘర్జనలు వస్తుంటాయి ఏరువాకలు వస్తుంటాయి. ఉన్నట్టుండి ఒక ప్రధాన పార్టీకి ఈ రాష్ట్రంలో 93 వెనుకబడిన కులాలు ఉన్నాయి అనే విషయం తెలిసింది . ఈ రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకున్ని అడిగి క్లా రిఫై చేసుకుందాం వెనుక బడిన కులాలు 93 ఉన్నయా 94 ఉన్నయా అని.

మిస్టర్ ఛైర్మన్:- ఎవరి లెక్కలు వారికి ఉంటాయి.

డా. శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి:- జ్ఞానేశ్వర్ ప్రకారం అయితే 93

మిస్టర్ ఛైర్మన్ :- ఇప్పుడు గవర్నమెంట్ రికార్డ్ ఉంది, జి . ఓ ఉంది .

DR. Y.S. RAJASEKHARA REDDY:- My statement is subject to correction. 93 అనుకునే let us proceed. *గవర్నమెంట్ గజిట్ ప్రకారం* 93. Chairman is an authority on that. అధ్యక్షా, 93 కులాల పేర్లు చెప్పి ఈ 93 కులాలకు కలిసి బడ్జెట్‌లో 2 శాతమా, 3 శాతమా ఇది ఎక్కడి న్యాయం అని అన్నారు . నేను అడుగుతున్నాను 93 కులాలకు సంబంధించి బడ్జెట్‌లో 2 శాతం, 3 శాతం అని అంటే చాలా తప్పు. ఆ డిపార్టుమెంటుకి సంబంధించి సరిగ్గా డిపార్ట్‌మెంటు ఇచ్చేది బి.సి వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ఉన్నదో లేదా యస్.సి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఉన్నదో ఆ డిపార్ట్‌మెంట్ స్పెసిఫిక్‌గా పిల్లలకు సంబంధించి స్కూళ్లు మెయింటైన్ చేస్తుంది, హస్టళ్లు మెయింటైన్ చేస్తుంది, స్కాలర్‌షిప్స్ ఇస్తుంది, ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. ఆ విధంగా ఆ డిపార్ట్‌మెంటుకి సంబంధించిన బడ్జెటే ఉంటుంది కాని బి.సి లకు సంబంధించి చాలా ఇతర ప్రయోజనాలు జరుగుతున్నాయి. ఇవ్వాళ సంవత్సరానికి సగటున 25 లక్షల ఇళ్లు కడుతున్నాము. ఇందులో కనీసం 50, 60 శాతం బి.సి లు ఉన్నారు . 7000 కోట్ల రూపాయల ఋణం మేం బ్యాంకుల ద్వారా ఇప్పిస్తే దానికి సంబంధించిన పావలా వడ్డీలో మేం ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరానికి పెట్టుకున్న బడ్జెట్ 300 అ యితే ఈ సంవత్సరం కనీసం 200 కొంచెం అటూ ఇటుగా ఉంటుంది. ఐ.కె.బి కి సంబంధించిన సభ్యులలో కూడా 51 శాతం వీకర్ సెక్షన్స్‌కి సంబంధించినటువంటి వారు ఉంటారు. పెంక్షన్‌లకు సంబంధించి ఇప్పటివరకు దాదాపు 49 లక్షల మందికి దాదాపు పెంక్షన్స్ ఇస్తున్నాం, వచ్చే ఏప్రిల్ కల్లా 65 లక్షల మందికి ఇవ్వబోతున్నాం. ఈ 65 లక్షలలో కూడా 50, 60 శాతం బ్యాక్‌వర్డ్ క్లాసుల వాళ్లున్నారు . కోటి యనభై రెండు లక్షల మంది కుటుంబాలకు ఈ తెల్ల రేషన్ కార్డులలో బియ్యం ఇస్తున్నాం . మేం అధికారంలోకి వచ్చేసరికి తెల్ల రేషన్ కార్డులు ఒక కోటి నలభై లక్షలే ఉన్నాయి . మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 42 లక్షల తెల్లకార్డులు పెరిగాయి. వీళ్లకు సంబంధించి 50, 55 శాతంకి పైగా ఎంతైతే జనాభా ఉంటారో అంతకంటే ఎక్కువగానే జనాభాలో వాళ్ల నిష్పత్తి ఎంత ఉంటుందో తెల్ల కార్డులలో అంతకంటే ఎక్కువగానే జనాభాలో వాళ్ల నిష్పత్తి తెల్ల కార్డులలో అంతకంటే ఎక్కువగానే ఉంటుంది . ఎందుకంటే అగ్ర వర్ణాలలో వాళ్ల జనాభా నిష్పత్తి మేరకు తెల్ల కార్డులు ఉండవు.

శ్రీ బి. నారాయణరావు :- బి.సి లు ఎంత మంది తీసుకుంటున్నారో చెప్పండి . నాకు నేనే పరిచయం చేసుకుంటాను, నా పేరు బొమ్మిడి నారాయణరావు, MLC.,

DR. Y.S. RAJASEKHARA REDDY :-Thank you Narayan Rao garu, MLC అని మాత్రం అర్థమైంది.

మిస్టర్ ఛైర్మన్ :- వారు మొన్న ఫిషర్‌మెన్‌కి సంబంధించి ఒక క్వశ్చన్ వేసి ప్రిస్క్రిప్షన్ మిమ్మల్ని అడిగారు. ఫిషర్‌మెన్ బ్లైండ్‌నెస్, దాని గురించి ముఖ్యమంత్రిగారు లోపలికి రాగానే సర్ C.M గారు వచ్చారు, డార్టరు, ప్రిస్క్రిప్షన్ ఇవ్వమంటారు అటువంటిది మామూలుగా జరుగుతుంటుంది. ముఖ్యమంత్రిగారు డాక్టరు అని అందరికీ గుర్తు చేశారు .

డా. శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి:- నారాయణరావు గారు this is the discussion on Governor's Address. నేను అంత డీటైల్స్‌కి పోవడానికి నాకు సమయం చాలాదు మళ్లీ మీకే బోరు కొడుతుందేమో, ఇప్పటికే నేననుకుంటున్నాను ఈ రోజు సమయం చాలదు కాబట్టి I requested the Chairman to extend it. ఇవ్వాళ కొంత చేసి రేపు కొంత చేస్తానని చెప్పాను . మీకు ఓపిక ఉన్నా నాకు ఓపిక ఉండాలి కదా. ఒకవేళ మీకు విసే ఓపిక ఉన్నా కూడా నాకు ఒకటే రోజు చెప్పడానికి ఓపిక ఉండాలి కదా. ఇవ్వాళ ఎంత వీలు ఉంటే అంత మాట్లాడుకుందాం, మళ్లీ మీకు గాని నాకు గాని ఓపిక తగ్గినప్పుడు we will postpone it again to tomorrow.

MR. CHAIRMAN :-We will go upto 1.15 P.M

డా. శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి:- So, we close it by 1.15 P.M and then go for resolution. ఒక్క అయిదు నిమిషాలు అటో ఇటో. నేను మనవి చేస్తున్నాను ఇవన్నీ కూడా ఇదేదో మేం ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ చేశాం . ఇంతకు ముందు ప్రభుత్వాలు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ చెయ్యాలి అన్న ఆలోచన కూడా చేయలేదు. ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ చేస్తే 4 లక్షల 32 వేల కుటుంబాలకు 6 లక్షల ఎకరాల భూమి దాంట్లో కూడా సైజబుల్ నంబర్లు ఉన్నారు . యస్.సి, యస్.టి లు కొంచెం ఎక్కువగా ఉన్నారు, బి.సి లు కొంచెం సైజబుల్‌గా ఉన్నారు.

మ.12.50

అధ్యక్షా, బి.సి.లకు మేము చేసినంత మేలు, చాలా చేశాం . వీవర్సుకు కానివ్వండి, షప్పర్డ్స్ కు కానివ్వండి, లేక ట్యాపర్స్‌కు కానివ్వండి, పిషర్‌మెన్‌లకు కానివ్వండి, ఏ ఒక్కరికి మా ప్రభుత్వం వచ్చిన తరువాత తీసున్న ప్రియారిటివ్ మెజర్స్, ఇవాళ టైం వుంటే మాట్లాడుకుందాం, లేదంటే రేపు మాట్లాడుకుందాం, అన్ని రకాలుగా ఫలానా విషయములో చేయలేదు, ఉదాహరణకు చెప్పాలంటే, ట్యాపర్స్‌కు, గీతా కార్మికులకు. బడ్జెటులో మేము అధికారంలోకి వచ్చిన సంవత్సరములో బడ్జెటులో ట్యాపర్స్ నుంచి అంటే ఎక్సైజ్ బడ్జెటులో దాదాపు యాభై ఆరు కోట్ల రూపాయలు by way of tree tax లేకపోతే ఈ సొసైటిలపై వేసే పన్ను పైనో డబ్బు వచ్చేది. అదే ఈ రోజు, I am subject for correction again not even five to seven crores వుందని అనుకుంటాను. అంటే 56 కోట్ల నుంచి 5, 6 కోట్లకు తగ్గించినాం మేము. పన్ను చెట్టు మీద పన్ను 250/- రూపాయల నుంచి దాదాపు

500/- రూపాయల వరకు వుండేది, 551/- రూపాయలు వున్న చెట్టు పన్ను పెద్ద పెద్ద పట్టణాల్లో ఇవాళ 25/- నుంచి 50/- రూపాయలకు చేసినాము. అధ్యక్షా, we believe బీద వాడు తన స్వేదంతో వచ్చే డబ్బుతో గవర్నమెంటు బ్రతకాలని ఏమి లేదు.

శ్రీ సి.హెచ్. సీతారాములు: కల్లు అమ్ముకోవటానికి వీలు లేని పరిస్థితి కల్పించారు సార్.

(అంతరాయం)

శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి:- ఒక్క హైదరాబాదు సిటిలో తీసివేసిన విషయం కరెక్టే,నేను కాదనడం లేదు. ఒక్క హైదరాబాదు సిటిలో మటుకు తీసివేశాం . మిగిలిన రాష్ట్రం అంతా కూడా సహాయం చేసినాము. ఆ హైదరాబాదు సిటిలో కూడా చెట్లు లేని కారణాన తీసివేయాల్సి వచ్చింది. లేదండి, even Greater Hyderabadలో కూడా మేము తీసివేయలేదు. ఒక్క old city of Hyderabadలో మాత్రమే తీసినాము. మళ్లీ Greater Hyderabad వచ్చినప్పుడు కూడా clarification ఇచ్చినాం . In Greater Hyderabad, we are not to do that. ఎందుకంటే చూస్తు చూస్తు, కళ్ల ముందు వాడు చనిపోయి, వీడు చనిపోయి, total గా clorahydriateగా జరుగుతుందని రోజు పేపర్ల నిండా వస్తుంటే, అంతా కల్తీ కల్లు వారి ఆరోగ్యాలు పాడు అవుతున్నాయని, చెట్లు ఇక్కడున్నాయని వస్తుంటే రోజు పెపర్లల్లో వస్తుంటే, మేము లిమిట్ చేశాం అంతే. ఇప్పుడు హైదరాబాదు లాంటి సిటిలో చాలా ఇతర avenues పనిచేసుకోవడానికి వుంటాయి. తీసివేసి కూడా హైదరాబాదు సిటిలో ప్రత్యేకమైన ప్రోగ్రాంల ఇచ్చి, కొంత మందికి ఆటోలు ఇచ్చి, కొంత మందికి self employment programme ఇచ్చి, rehabilitation కూడా బాగా చేసినాం . ఒక్క పాత హైదరాబాదు సిటి ఎల్లలు వున్నాయె, old city of Hyderabad లో మటుకు తీసినాం . Greater Hyderabad కు సంబంధించి కూడా మొన్న ట్యాపర్స్ వస్తే మేము ప్రామిస్ చేసినాం . We are not going to include in all this Greater Hyderabad కు సంబంధించి చేయమని కుడా చెప్పినాం . We are only concerned about the general health of people, ఆవిధమైన ఇబ్బందులు లేకుండా అన్ని రకాలనైన వెనుకబడిన కులాలకు సంబంధించిన వారికి కూడా మేలు చేసినాం .

శ్రీ సి.హెచ్. సీతారాములు: ఎక్స్‌గ్రేషియా పెంపు గురించి సార్,

(అంతరాయం)

శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి:- ఇంతకు ముందు వున్న ఎక్స్‌గ్రేషియా యాభై వేలు వున్నదాన్ని మేము రెండు లక్షలు చేసినాము. Operational inconvenience ఏమన్నా వుంటే చెప్పండి, మంత్రి గారు వున్నారు, we will have a meeting with you and ultimateగా గవర్నమెంటు డబ్బు ఇస్తుంది. ఏమన్న వుంటే చెప్పండి. రాజలింగం గారు వున్నారు, ఏమన్న operational inconvenience వుంటే చెప్పండి. ఫలానా విధంగా మార్చండి అని చెప్పండి, ఇప్పుడు డబ్బు గవర్నమెంటు ఖర్చు పెడుతున్నప్పుడు, proper గ utilise కావాలనే ఆశ కూడా గవర్నమెంటుకు

వుంటుంది కదా. మాకేమి అభ్యంతరం లేదు, no problem. దానికి సంబందించిన డీటైల్స్ అన్ని మళ్లీ బ్యాక్‌వర్డ్ క్లాస్ వెల్ఫేర్ బడ్జెట్‌లో బాగా డిటైల్స్ మాట్లాడుకోవచ్చు.

శ్రీ సి.హెచ్. సీతారాములు: ల్యాండ్ విషయము చెప్పలేదు సార్,

(అంతరాయం)

శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి:- లేదు, ల్యాండ్ విషయము ఈ context లో చెప్పాను. ఇందులో కూడా 93 మంది వున్నారని, 93 కులాలు వున్నాయని క్రొత్తగా ఒకాయనకు తెలిసింది వెనుకబడ్డ కులాలు, దీని గురించి ఆ contextలో చెప్పడం జరిగింది.

(అంతరాయం)

అసలు వెల్ఫేర్ గురించి మాట్లాడవలసి వస్తే, ఎప్పుడైనా కూడా ఇటువంటి concept ఎవరికైనా వచ్చిందా. saturation చేయాలి, వెల్ఫేర్‌లో saturation చేయాలి. అర్హత వున్న ప్రతి పేద వాడికి ప్రభుత్వం నుంచి జరుగవలసిన మేలు జరుగాలి అని ఆలోచన గతంలో ఎప్పుడైనా, ఏ ప్రభుత్వాలకైనా వచ్చిందా అని అడుగుతున్నాను. ఉదాహరణకు ఇళ్లకు సంబంధించి, totalగ saturate చేస్తున్నాం మేము. ఇళ్లకు సంబంధించిన saturationలో ఇంతకు ముందు ఏవిధంగా జరిగేది, ఇప్పుడేవిధంగా జరుగుతుందనేది గమనించండి. సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో MLAకు ఒక 500 ఇండ్లు ఇచ్చే వాళ్లు. Incharge మంత్రి గారికి ఒక 500 ఇండ్లు ఇచ్చేవారు. ఇంకొంత, ముఖ్యమంత్రి వద్దకూడా కొంత పెట్టుకునేవారు. State Reserve Quota అని చెప్పి. అధ్యక్షా, ఇది Incharge Minister కి గాని, లేకపోతే స్టేట్ రిజర్వు కోటాలో గాని, లేకపోతే MLAకు ఇచ్చిన కోటాలో ఇళ్లు గాని, ఒక్కొక్క చోట ఒక్కొక్క గ్రామములో అంతకు ముందు ఎప్పుడో పట్టా యిచ్చినా, గుడిసెలు వున్నా, గుడిసె, గుడిసె చూసి, ఈ గుడిసెకు సంబంధించిన వాడు తెలుగు దేశాం పార్టికి ఓటు వేశాడా, లేకపోతే ఏ పార్టికి ఓటు వేశాడు, వీడికి ఇవ్వాలా, లేదా అని చెప్పి, ఆ గ్రామానికి సంబంధించిన నాయకుడు చెప్పితే ఇవ్వడం లేకపోతే మానేయడం . MLAలకు 500 ఇండ్లు, Incharge Ministerకు మరో 500 ఇళ్లు, స్టేట్ రిజర్వు కోటాలో మరో 500. నేనేమి ఇంకో పార్టికి సంబంధించిన MLAలకు ఇంకో విధంగా చేసారని చెప్పడం లేదు. ఇంకొక పార్టికి సంబంధించిన MLAలు వాళ్ల పార్టికి ఓటు వేశారా లేదా అనేది చూసుకుని 500 ఇళ్లు ఇచ్చారు. తెలుగు దేశం పార్టి ఒక వేళ అధికారంలో వున్నా, సపోజ్ పులివెందులలో నాకే ఒక ఐదు వందల ఇండ్లు ఇచ్చారండి, నేనేమి చేసింటా, నేను మీలాగే చేసి వుంటా, నేనేమి పెద్ద ఇంకో విధంగా చేశాననిచెప్పి నేనేమి అనడం లేదు. అందరూ అట్లే చేసి వుంటారు. నాకు ఇచ్చిన 500 ఇండ్లు, నేను నా మండలానికి సంబంధించిన నాయకులకు ఇచ్చి వుంటా, వారు కూడా అదే విధంగా పంచి వుంటారు. I am just not, నేనేమో, మీరంతా పనికి మాలిన వాళ్లు నేనేమో చాలా గొప్పవాడినని అని చెప్పడం లేదు. మా పార్టికి సంబంధించిన శాసన సభ్యులు గొప్పవాళ్లు అని నేనేమి అనలేదు. కాని ఇంతకు ముందు ఆ విధంగా జరిగింది అని అంటున్నాను. ఏ పార్టికి సంబంధించిన వారు వారికి అవకాశం వచ్చినపుడు వారి పార్టికి సంబంధించిన వాళ్లకు ఇచ్చుకున్నారు. ఆ విధంగా కాకుండా మేము అధికారంలోకి వచ్చిన తరువాత, మొదటి రెండు సంవత్సరాలలో అంతకు ముందు సంవత్సరానికి సగటున మూడు లక్షల ఇండ్లు కట్టింది, తెలుగుదేశం పార్టి అధికారములో వుండగా ఆ తొమ్మిది, పది సంవత్సరాలలో. బాగా కట్టామని

చెప్పి అనుకున్నారు వాళ్లు. కాని మేము అధికారంలోకి వచ్చిన తరువాత, మేము ఎన్నికలకు ముందు వాగ్ధానం చేశాం . మేము అధికారంలోకి వస్తే ఈ ఐదు సంవత్సరాలలో, ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు ఇళ్లు ఇస్తామని చెప్పి చెప్పాం . ఎన్ని అవసరం వుంటే అన్ని. మొదటి రెండు సంవత్సరాలలో సంవత్సరానికి సగటున ఆరు లక్షల ఇండ్లు కట్టినాము. 2004-05లో 5,28,552 ఇండ్లు కట్టినాము. 2005-06 లో 6,83,243 ఇండ్లు కట్టినాము . అంటే సగటున ఆరు లక్షల ఇండ్లు సగటున రెండు సంవత్సరాలకు కలిపి పన్నెండు లక్షలకు పైగా ఇండ్లు కట్టినాము . కాని మా పార్టీకి సంబంధించిన MLA లు కానివ్వండి, మరొకరు కానివ్వండి ఇంకా నా దగ్గర వున్న కోటా ఎక్కువ ఇవ్వండి అని ప్రతి రోజు వచ్చే వాళ్లు. ఇంకా కొంత మందికి సంబంధించి, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలకు సంబంధించిన MLA లు కొంత మంది వచ్చి, సార్, మాకిచ్చే కోటాలో యస్.సి. లకు కొంత తగ్గించి, బి.సి. లకు మిగిలినా వారికి ఎక్కువ ఇవ్వండి అని చెప్పినారు. అదేంటయ్యా యస్.సి.లు అందురూ అయిపోయినారా, మీ constituency లో యస్.సి.లు లేరా అని అడిగితే, సార్, యస్.సి.లు కట్టుకోలేకపోతున్నారు మీరిచ్చిన కోటాలో, వాళ్లు కట్టుకోలేక పోతున్నారు కాబట్టి కోటాను వాడుకోలేకున్నాము. యస్.సి.లకు సంబంధించి యాభై శాతం లిమిటేషన్ వుంది. కాబట్టి యస్.సి. కోటా తీసి బి.సి.లకు ఇవ్వమని చెప్పి యస్.సి. MLA లు వచ్చి అడిగారు. మేము దీని గురించి బాగా ఆలోచన చేశాము. ultimate గా మా ఎన్నికల ప్రణాళికలో ఒక ప్రధానమైన వాగ్ధానం, ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఒక ఇల్లు కట్టిస్తాము. అది 25,000/- రూపాయలిచ్చి ఇల్లు కట్టించే ఏర్పాటు చేయగలుగుతున్నామా, ఆ 25,000/- రూపాయలల్లో 17,500/- రూపాయలు లోను, 7,000/- రూపాయల వరకే సబ్సిడి ఇచ్చి, మిగిలినది లోను అనుకుని మళ్లీ వెనక్కు వసూలు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నామా, మొత్తం మీద, ఏమి చేసిన కూడా, ఎట్లా చేసినా కూడా ఇళ్లు కట్టే ఏర్పాట్లు ఏ మేరకు చేయగలుగుతున్నామనే విషయాన్ని తీవ్రంగా ఆలోచన చేస్తే ఈ సమస్య, సంవత్సరానికి ఆరు లక్షల ఇండ్లు కడితే, మేము ఒకవేళ ఎన్నికల ప్రణాళికలో మేము నలభై లక్షల ఇండ్లు కడతామని వాగ్ధానము చేసినాము. మొదటి రెండు సంవత్సరాలల్లో ఆరు లక్షల ఇండ్లు కట్టినాము. తరువాత సంవత్సరం ఎనిమిది లక్షల ఇండ్లుకట్టి, తొమ్మి ది లక్షల ఇండ్లు కట్టి తరువాత సంవత్సరం పదో, పన్నెండు లక్షల ఇండ్లు కట్టినా కూడా, నలభై లక్షల ఇండ్లు కట్టినా కూడా పూర్తి అవుతుందన్న నమ్మ కం రాలేదు నాకు.

మ.1.00

ఎన్నికల ప్రణాళికలో 40 లక్షల ఇళ్లు కడతాం అని అన్నాము. మొదటి 2 సంవత్సరాలలో 6 లక్షలు కట్టాము. తర్వాత సంవత్సరం 8 లక్షలు, 9 లక్షలు ఇళ్లు కట్టి 10-12 లక్షలు కట్టినప్పటికీ, ఆ విధంగా 40 లక్షల ఇళ్లు కట్టినప్పటికీ పూర్తవుతుందన్న నమ్మకం నాకు లేదు. సో, నేను అనుకునేది ప్రతి మండలం ఒక యూనిట్‌గా తీసుకుని, ఆ మండలాన్ని గ్రామాలుగా, 3 విభాగాలుగా విభజించు కుని, వచ్చే 3 సంవత్సరాలలో మళ్లీ ఎన్నికలకు పోయే నాటికి ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవాల్సిన అవసరం మాకుంది. ఈ 3 సంవత్సరాలలో 3 వ భాగం గ్రామాలను, 3 వ భాగం మునిసిపల్ వార్డు లను ఒక్కొక్క యూనిట్‌గా తీసుకుని, ఒక సంవత్సరం ఒకటి, రెండవ సంవత్సరం, మూడవ సంవ త్సరం మిగిలిన భాగాలను ఆ విధంగా తీసుకుని ఆ విధంగా ఇళ్లను పూర్తి చేద్దాం. ఇల్లు లేని ప్రతి నిరు పేదకు ఇల్లు ఇద్దాం.

పెన్షన్ రాని ప్రతి నిరుపేదకు పెన్షన్‌లు ఇస్తాం. నేను పాదయాత్రకు పోయినప్పటి నుంచి చూస్తున్నా. ఎక్కడికిపోయినా గ్రామాలలో మరీ కరువు వచ్చినపుడు చాలా మంది పేదవాళ్లు పెన్షన్ కావాలని అడుగుతున్నారు. రూ.75 ఇచ్చారు వితంతువులకు, వికలాంగులకు. పెన్షన్ కావాలని ఎవ రైనా అడిగితే వాళ్లను నీకు పిల్లలు లేరా, కొడుకులు లేరా, కూతుళ్లు లేరా, మిమ్మల్ని చూడటం లేదా అని అడిగేవాళ్లు. ఆల్‌మోస్టు ఇన్‌వేరియబుల్‌గా ఆన్సర్ వచ్చింది. ఉన్నారు నాయనా, ఉన్నా వాళ్లు చూసుకోలేకుండా ఉన్నారు. వాళ్ల పిల్లల్నే వాళ్లు చూసుకోవడం కష్టంగా ఉంది, మమ్మల్ని ఏం చూస్తారు అని. వాళ్లు తమ పిల్లల్ని తప్పు పట్టలేదు. బీదతనం అటువంటిది. బీదతన్నాన్ని అర్థం చేసుకోగలు గుతాం. కాబట్టి చెబుతున్నారు. నేను పాదయాత్ర చేసినపుడే పత్రికలకు చెప్పాను. అర్హత ఉన్న ప్రతి వాళ్లకి, పెన్షన్స్ ఇవ్వాలని. దీనిని గురించి ప్రస్తావన వచ్చినపుడు మా సబితమ్మ అంది, '' అన్నా ఇళ్లు, పెన్షన్లు రెండూ ఇస్తే అసలు సమస్యే ఉండదు '' అని. చాలా మటుకు ప్రధానమైన సమస్యే ఇది. It is my experience also. నేను అధికారం లోకి వచ్చాక ఒకటి రెండు సంవత్సరాలు ఎక్కడికి వెళ్లినా సరే పెన్షన్లు కావాలని కట్టలు కట్టలు దరఖాస్తులు వచ్చాయి. పాదయాత్రలో కూడా పత్రికల వాళ్లు అడిగేరు. మీకొచ్చిన దరఖాస్తులను ఏం చేస్తారని. నేను చెప్పాను, గవర్నమెంటుకి పంపిస్తాను, రిడ్రెస్ చెయ్యమని. Most of the petitions are for Housing and Pensions. ఇటువంటి పోలసీ డెసిషన్స్ వల్ల సమస్యలను అర్థం చేసుకుంటే ఇటువంటి పిటిషన్లు రావు అని చెప్పాను. That has happened exactly after 4 years. అంతకు ముందు వచ్చిన పిటిషన్లలో 4-5% కూడా ఇప్పుడు రావడం లేదు. Most of the petitions are only of this nature. అంతకు ముందు అధికారంలోకి మేము వచ్చినపుడు 1-2 సంవత్సరాలు రాజీవ్ పల్లెబాటలోను, రాజీవ్ నగర బాటలోను పోయినపుడు పిటిషన్లు కలెక్టు చేసుకోడానికి పెద్ద పెద్ద గోతాలు, డబ్బాలు పట్టుకెళ్లేవారు. గన్నీబ్యాగ్స్ పట్టుకెళ్లే వారు. ఇప్పుడు అసలు చాలా తగ్గి పోయాయి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు సభ్యులు తయారయ్యారు పిటిషన్లు ఇవ్వడానికి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అంతకు ముందు ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పెన్షన్లు కావాలని ఎవరైనా అడిగితే .....

( శ్రీ పి. యాదగిరి నుంచి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మా యాదగిరి విషయం ఏమిటంటే, రామునితో కపివరుండిట్లనియె అన్న దానిని రాముని తోక పివరుండిట్లనియె అని చదువుతాడు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : యాదగిరి గారు చెప్పిన విషయం I am aware of it. వరంగల్‌లో ఈ సమస్య గురించి నాకు తెలుసు. వరంగల్లులో పెన్షన్లు విషయంలో స్మార్ట్ కార్డులు ఇంట్రడ్యూస్ చేశాక దాదాపు అంతకు ముందు ఇచ్చే 15 వేల మంది పెన్షన్ కార్డులు తీసుకోడానికి రాలేదు. వారు ఉన్నారో లేదో తెలియదు. ఇవన్నీ బోగస్ అనడం లేదు. We are getting it examined. Basic గా టెక్నాలజీ అనేది, we should use to see it with the best of the transparency. ట్రాన్స్‌పరెన్సీ కోసం టెక్నాలజీని వాడుకునే విషయంలో అభ్యంతరం లేదు. వాడు తున్నాం. All this can't be done over-night. మేము ఈవేళ ఇస్తున్న 49 లక్షల పెన్షన్లు

నూటికి నూరు పాళ్లు అర్హత ఉన్న వాళ్లకే ఇస్తున్నామని అనర్హులకు ఒక్కరికి కూడా ఇవ్వడం లేదని I am not here to certify. I am not doing that.

కాని ఒకటి గమనించండి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు 1 కోటి 40 లక్షల వైట్ కార్డులు ఇచ్చారు. అని ఈ వేళ 1 కోటి 82 లక్షలు అయ్యాయి. మాకు ఏమీ అభ్యంతరం లేదు. అర్హత ఉన్న వాళ్లు ఎంతమందికి అవసరం ఉంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. ఇన్‌కమ్ లిమిట్ ఏదో రూ. 30 వేలు పెట్టుకుంటాం అనుకోండి, రూ. 40 వేలు ఉన్నవాడు తీసుకున్నప్పటికీ అది పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు. కానీ బోగస్ కార్డులు 100 గాని 50 గాని డీలర్ వద్ద పెట్టుకుని డ్రా చేసుకుంటే అది తప్పు. కాబట్టే దానిని గురించే రీసర్వే చేయించి, ఐరిష్ ఐడెంటిటీ కార్డులు చేయించాం. దీనివల్ల డూప్లికేషన్ కొంతవరకూ తక్కువ. ఈ ఐరిష్ కార్డులు కూడా ఒక మండలానికి సంబంధించి నోటిఫికేషన్ అయింది తప్ప మిగిలిన మండలాలు, జిల్లాలు ఇంకా కాలేదు. విద్య ఉన్న మండలాలు, జిల్లాలు తక్కువ ఉంటాయి. దానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ తెచ్చుకోవాలంటే దాని ఖర్చు కంటే, కాస్తో కూస్తో మిస్‌ఎప్రాప్రియేషన్ అయినప్పటికీ దానిలో ఖర్చు తక్కువ ఉంటే ఆ సాఫ్ట్‌వేర్ కొనే ఏర్పాటు ఇంతవరకూ చేయలేదు. All these things are happening. We don't need to hide anything. ఇందులో దాచిపెట్టుకోవలసిన అవసరం ఏమీ లేదు. ఎక్కడైనా కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకోవలసిన అవసరం ఉంటుంది గవర్నమెంటుకి. వరంగల్లులో స్మార్టు కార్డులను ఇంట్ర డ్యూస్ చేసాం. ఈవేళ వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్పులు ఇస్తున్నాం. బిసి, ఎస్‌సిల హాస్టల్సులో బోగస్ పేర్లు రాసుకుని వార్డెన్లు తింటున్నారని కంప్లయింట్సు వస్తున్నాయి. We are trying to introduce some better ways. ఇపుడు అల్టిమేట్‌గా IT for the benefit of common man అంటే ఏమిటండీ? ఇవే. ఈగవర్నెన్సు అంటే ఏమిటండి? ఊరికే మాటలు చెప్పుకుంటే లాభం లేదు కాదా. ఐరిష్ ఐడెంటిఫికేషన్‌తో రేషన్ కార్డులు ఇంట్రడ్యూస్ చేశాము. వీటికి సంబంధించి పెన్షన్లు విషయంలో స్మార్ట్ కార్డులు ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. NREGP కి సంబంధించి 25 లక్షల మందికి సంబంధించిన డీటెయిల్సు అన్నీ పేపర్లలో వున్నాయి. ఈవేళ ఇందిరమ్మ మొదటి విడతకి సంబంధించి 18 లక్షల 78 వేల మందికి ఇళ్లు శాంక్షను చేశాము. అందులో ఇప్పటికే 11 లక్షల 86 వేల ఇళ్లు పూర్తయ్యాయి. 3-4 రోజుల క్రితం అనుకుంటాను, సరిగా గుర్తు లేదు. అసెంబ్లీలో ఒక క్వశ్చన్ ఏదో వచ్చింది ఫిగర్సు మీద. క్వశ్చన్‌కు సంబంధించి మినిస్టర్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.

మ.1.10

మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఎట్లా ఉందంటే, ఆంధ్ర ప్రదేశ్‌కి సంబంధించిన మొత్తం హౌసింగ్ ప్రోగ్రామ్‌ని మూడుగా డివైడ్ చేశారు. ఒకటి ప్రీ ఇందిరమ్మ పిరియడ్. అంటే 1979 వ సంవత్సరంలో మొట్టమొదటి స్కీమ్ ఇంట్రొడ్యూస్ చెసినప్పుడు, చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అంతకు ముందు బ్రహ్మానందరెడ్డి గారు ఉన్నప్పుడు నా నియోజకవర్గంలోనే తాళ్లపల్లి గ్రామంలో ఒక ఎస్.టి. కాలనీ కట్టారు. ఆ ప్రొగ్రామ్ లాగానే తీసుకొన్నారు 1979 వ సంవత్సరంలో అనుకొంటాను. 1979 వ సంవత్సరం నుండి, మేము అధికారంలోకి వచ్చిన మొదటి రెండు సంవత్సరాలు కలిపి ఇది ప్రీ ఇందిరమ్మ పిరియడ్ అన్నాము. హౌసింగ్ ప్రోగ్రామ్‌లో ప్రీ ఇందిరమ్మ పిరియడ్, పోస్ట్ ఇందిరమ్మ పిరియడ్‌గా డివైడ్ చేశాము. పోస్ట్ ఇందిరమ్మ పిరియడ్ అంటే శ్యాచురేషన్ అనే కాన్‌సెప్ట్. అంతకు ముందు అంతా స్కాటర్డ్‌గా, ఒక గ్రామంలో వంద ఇళ్లు అవసరం ఉంటే 20 ఇవ్వడమో, పది ఇవ్వడమో జరిగేది. ఆ విధంగా ప్రీ ఇందిరమ్మ పిరియడ్‌లో మొత్తం సాంక్షన్ చేసినవి 64 లక్షల 24వేల 98

కాగా, ఇందులో 62 లక్షల 83 వేల 923 ఇళ్లు కట్టడం పూర్తి అయింది. మిగిలిన లక్షన్నర ఇళ్లు కట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్టాప్ కాలేదు. దాని తరువాత, ఇందిరమ్మ ఫేజ్ I లో, 200607 కి సంబంధించిన 18 లక్షల 78వేల 977 ఇళ్లు కట్టడానికి తీసుకొన్నారు. అందులో 5.2.2008కి, అంటే 15 రోజుల క్రితానికి 11 లక్షల 86వేల 31ఇళ్లు పూర్తి అయ్యాయి. 200607 కి సంబంధించి ఫేజ్ వన్ ప్రోగ్రాం డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన లెక్కలు, ఇందిరమ్మ ఫేజ్ II 200708 లో 25,71,161 ఇళ్లు తీసుకొన్నాము. ప్రతి ఇంటి విషయం it is on online. ఎప్పుడు ఏ గ్రామంలో ఎంత మందికి ఇళ్లు ఉన్నాయంటే ఫోటోతో సహా వివరాలు ఉన్నాయి. ఎక్కడైనా తప్పు ఉంటే దయ చేసి చెప్పండి. అన్ని పార్టీల వారికి సి.డి.లను పంపించడం జరిగింది. ఇంకా ఎవరికైనా కావాలంటే ఇస్తాము. లబ్ది దారులకు సంబంధించిన వివరాలు, వారి ఫోటోలు, రేషన్ కార్డుల డీటేల్స్ అన్ని కంప్యూ టర్‌లో ఉన్నాయి. అవన్నీ ఆన్ లైన్‌లో కూడా ఉన్నాయి. ఆ సి.డి.లు కావాలంటే పంపే ఏర్పాట్లు చేస్తాము. ఇందిరమ్మ రెండవ విడతలో 25,71,161లు సాంక్షన్ అయితే, అందులో 5.2.2008కి పూర్తి అయినవి 38,308. ఇంకా కాడా పూర్తి అవుతాయి. ఇందిరమ్మ ఫేజ్ వన్‌కి సంబంధించి సాంక్ష న్ అయినవి18,78,977 అయితే, ఈ రోజు ఇన్ని పూర్తి అయ్యాయి. పోయిన సంవత్సరం మార్చ్‌కి పూర్తి అయినవి కొన్ని ఉంటాయి, ఈ సంవత్సరం మార్చికి పూర్తి అయినవి కొన్ని ఉంటాయి, ఇంకా పెండింగ్ కొన్ని వచ్చే సంవత్సరానికి ఉంటాయి. ఇందిరమ్మ ఫేజ్ టు లో ఈ సంవత్సరానికి సాంక్షన్ చేసినా, ఈ సంవత్సరంలో పది శాతమో, ఇరవై శాతమో, ముప్పై శాతమో పూర్తి అవుతాయి. మళ్లీ వచ్చే సంవత్సరానికి కొన్ని పూర్తి అవుతాయి. తరువాత సంవత్సరానికి కూడా కొన్ని పూర్తి అవుతాయి. ఇటువంటి డీటేల్స్ ఇస్తే ఫేజ్ వన్‌కి సంబంధించి 200607 సంవత్సరంలో 18 లక్షల78వేల977 ఇళ్లు కట్టి, అందులో 11లక్షల86 వేల031 ఇళ్లు పూర్తి అయ్యాయని చెప్పి, ఇందిరమ్మ అని సపరేట్‌గా ఒక హెడ్డింగ్ వేసి 2006-07 లో శ్యాంక్షన్స్, కంప్లీషన్స్ అనే సెపరేట్ హెడ్డింగ్ 2007-08 లో సాంక్షన్స్, కంప్లీ షన్స్ అని సెపరేట్ హెడ్డింగ్, ప్రీ ఇందిరమ్మ అని మరో హెడ్డింగ్, టోటల్ సాంక్షన్స్, టోటల్ కంప్లీషన్ అని చెప్పి... ఈ విధంగా టోటల్ సాంక్షన్స్, ఒక కోటి ఎనిమిది లక్షల 74 వేల 236 అంటే ఇందిరమ్మ ఫేజ్ టు కలిపి, మొత్తం శ్యాంక్షన్స్ ఒక కోటి ఎనిమిది లక్షలైతే, అందులో 75వేల ఇళ్లు పూర్తి అయ్యాయని చెప్పి చూపించడం జరిగింది. ఇందులో ప్రీ ఇందిరమ్మలో 62 లక్షలు. మేము అధికారంలోకి వచ్చిన తరువాతవి 12 లక్షలు, మొత్తం కలిపి, ప్రీ ఇందిరమ్మలో ఇస్తే, దానిని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తప్పుపట్టి, ఇదేమిటి, అసెంబ్లీలో మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ 2006-07లో 11లక్షల86వేల 031 పూర్తి అయ్యాయని అంటారు, మీరే రెండు రోజుల క్రితం ఇచ్చిన ఎకనామిక్ సర్వే ప్రకారం, ఇచ్చిన సమా చారం ప్రకారం 2006-07 ప్రకారం 5లక్షల73 వేల846 గా ఉన్నాయి, మీరు అసెంబ్లీని తప్పుదారి పట్టి స్తున్నారు, రాష్ట్ర ప్రజలను మోసం చేసున్నారు అని అన్నారు. మేము ఎక్స్‌ప్లెన్ చేసే సమయానికి, మాకు ఎక్స్‌ప్లనేషన్ చెప్పడానికి అవకాశం ఇవ్వకుండా వెల్ లో కూర్చొంటారు.

శ్రీ పి. యాదగిరి : మీరు ప్రింట్ మిస్టేక్ అన్నారుగా.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : నేనేమి చెప్పానంటే, మేము హౌజ్‌కి ఇచ్చింది, ఇది అది రెండూ కరెక్ట్. ఎక్కడైనా ప్రింట్ మిస్టేక్ ఉంటే ఉండవచ్చు, కానీ, నేను ఇప్పుడు ఇచ్చిన స్టేట్‌మెంట్ నూటికి నూరుపాళ్లు కరెక్ట్. ఏదైనా స్టేట్‌మెంట్‌లో తప్పు ఉంటే అది ప్రింటర్స్‌డెవిల్ ఏమైనా ఉంటుందేమో అని అన్నాను. కానీ ప్రింటర్స్ డెవిల్ కూడా లేదు. ఈ విధమైన ఎక్స్‌ప్లనేషన్ ప్రకారమూ it is

not even printers devil. ఇన్ఫర్మేషన్ కరెక్టుగా ఇచ్చాము. రాయలసీమ ప్రాంతంలో ఒక సామెత ఉంది. 'బట్టకాల్చి ముఖంపై వేయడం' మామూలుగా తెల్లని బట్ట కాల్చి ముఖంపై వేశారనుకోండి, కాల్చిన బట్ట నల్లగా అవుతుంది. ముఖంపై వేస్తే, వెంటనే తుడుచుకొనె ప్రయత్నం చేస్తాము. వెంటనే, ఎంత తుడుచుకొంటె, అంత ఎక్కువ నల్లగా అవుతుంది.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : మీరు ఇక్కడ, తుళ్లలో రాళ్లు పెట్టి కొడుతున్నారు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : నేను అంటున్నది... ఫైన్ అభ్యంతరం లేదు. ప్రధాన ప్రతిపక్షనాయకుడు గార్కి అనుమానం వస్తే ఫైన్. Government has to clarify. అనుమానాన్ని బాగా పెద్దగా ప్రాజెక్ట్ చెసి మేముఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే సమయంలో, వెనక నుండి పదండి, పదండి అని వారి సభ్యులను మీరు పోండి వెల్‌లొకూర్చోండి అని...

(అంతరాయం)

క్లారిఫికేషన్ అడగవద్దని అనలేదు. అడగడం మీ హక్కు. మీరు అడగాల్సిందే. జవాబు చెప్పాల్సింది మా బాధ్యత. మీ హక్కు మీరు ఉపయోగించుకొంటారు. మా బాధ్యతను మమ్మల్ని నిర్వహించవద్దు అంటారు. ఇది ఎక్కడి న్యాయం. రాజేంద్ర ప్రసాద్‌గారు కూర్చోండి.

శ్రీ వై. వి.బాబూరాజేంద్ర ప్రసాద్ : అక్కడ చెప్పకుండా ఇక్కడ చెపితే ఎట్లా. అక్కడ జరిగింది ఇక్కడ వివరిస్తుంటే ఎట్లా.

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి : ప్రసాద్, పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో నేను ఏదైనా మాట్లాడుతుంటే మీరు అభ్యంతరం చెప్పవచ్చు. ఇంటరప్ట్ చేస్తున్నప్పుడు నేను కూర్చొంటే మీరు మాట్లడవచ్చు. When I am not yielding ఎక్కువ సేపు అలా మాట్లడవద్దు.

మ. 1.20

అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన నాయకుడే కాదు ఈవెన్ రాజేంద్ర ప్రసాదుకు కూడా అనుమానాలు వస్తే వారు క్లారిఫై చేసుకోవచ్చు. మమ్మల్ని అడిగే హక్కు వారికి ఉంది. కాని మా బాధ్యతలను నిర్వహించడానికి ,మీరు అడిగిన ప్రశ్నలను క్లారిఫి చేయడానికి మాకు అవకాశం ఇవ్వక పోవడం అది తప్పు. సమాధానం ఇవ్వడానకి ప్రయత్నం చేస్తూ వుంటే వారు ఆ విధంగా చేయడం తప్పు.

(Interruptions)

MR.CHAIRMAN: He is the Leader of the House. Being the Chief Minister, he has got every responsibility to complete the agenda of the House.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు అర్థమయ్యేదేమంటే, ఇకకడ అసెంబ్లీకి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇందిరమ్మ అన్న హెడ్డింగు పైన హెడ్డింగ్ పెట్టి దానికి ఇంతవరకూ, 2006-07 వరకూ క్లియర్‌గా ఇస్తే, ఇందిరమ్మ కింద, 2006-07 లో ఇంత క్లియర్‌గా శాంక్షన్స్ చేసినవి ఇంత, కంప్లీట్ అయినవి ఇన్ని అని చెప్పినవి క్లియర్ చేశాము. 2005-06 సంవత్సరాలకు తేది. 05-02-08న ఈ స్టేట్‌మెంట్ ఇచ్చాము. అంటే ఇది తప్పు చేసినట్లా? All these figures are full fledged figures. మా ఇష్టం వచ్చిన ఫిగర్సు రాస్తున్నారు అంటున్నారు. ఇది క్విజ్ కాంపిటీషన్ కాదు. వారన్నట్లు ఏదంటే అది చేయడానికి, చెప్పడానికి . నేను అష్టావధానం, శతావధానం చేయడానికి కాదు ఉండేది. వారడిగిన దానికి క్లారిఫికేషన్ ఇచ్చేప్పుడు, పూర్తిగా ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాల్సి ఉంది. అందుకు మేం ప్రయత్నం చేస్తూ ఉంటే దానిని వినే ఓపిక కూడా లేకపోతే అది మటుకే తప్పు అని అంటున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు: క్లారిఫికేషన్ ఎక్కడా ఇవ్వలేదు.

MR.CHIARMAN: He has corrected also.

శ్రీ దాడి వీరభద్ర రావు : సి.ఎమ్ గారూ మాకు కూడా స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేస్తారా? సిడి లు కూడా అన్ని పార్టీల వారికీ ఇచ్చారా?

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : తప్పకుండా ఇస్తాము. మాకు ఎటువంటి ఇబ్బందీ లేదు. నో ప్రాబ్లెం . మీకు పంపిస్తాను. We will again reiterate our orders to all the District Collectors to circulate the C.Ds in every respect. ప్రతి జిల్లాలోనూ అన్ని పార్టీల వారికీ పంపించమని రెండో సారి కూడా చెప్పడం జరిగింది. మళ్లీ కూడా చెప్పడం జరుగుతుంది. పంపించడం జరుగుతుంది.

With regard to allotment of houses to the minorities, ఒక చిన్న విషయం మన వి చేయాలి. ఈ సంవత్సరం అంతటికీ కలిపి శాంక్షన్స్ 1979 నుంచి ఇప్పటి వరకూ రూ. ఒక కోటి 8 లక్షలు అయితే, అందులో మా ప్రభుత్వానికి, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 లక్షల ఇళ్లు , రెండు సంవత్సరాల క్రితంవి కూడా కలపి ప్రీ ఇందిరమ్మ పీరియడ్‌లో మొత్తం శాంక్షన్ 64 లక్షలు అయితే, 63 లక్షలు దాదాపు పూర్తి చేయడం జరిగింది. ఇందిరమ్మ మొదటి విడత 18 లక్షల 78 వేలు, రెండవ విడత 28 లక్షల 71 వేలు అంటే 25 ప్లస్ 19 మొత్తం 44 లక్షలు అయ్యాయి. మూడవ విడత 44 లక్షలు ప్లస్ 12 లక్షలు అంటే 66 లక్షలు అంటే దాదాపు 78 లక్షలు అయ్యాయి దాదాపు 80 లక్షల ఇళ్లు ఈ 5 సంవత్సరాలలో ఈ ప్రభుత్వం శాంక్షన్ చేసింది. ఇందులో కనీసం 50 లేక 60 లక్షల ఇళ్లు పూర్తి అయినా కూడా మిగిలినది జరుగుతున్నా కూడా ఎన్నికలకు పోయేసరికి........

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇందులో సగం ఫ్రాడ్.

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి: ఇంత సేపూ చెప్పినా, మీరు అనేది ఎలా ఉందంటే రాత్రంతా రామాయణం విని పొద్దున లేచి రాముడికి సీత ఏం కావాలి అని అన్నట్లు ఉంది. మీకు సిడీలు పంపిస్తాను. చెక్ చేసుకోండి. గ్రామ గ్రామాలకు పోయి ఇందులో ఏ విధంగా మైనారిటీలకు ఇచ్చారో చూడండి. గౌరవ సభ్యులు మైనారిటీలకు ఎంత ఇచ్చారని అడిగారు, మైనారటీలకు గాని, బిసిలకు గానీ, ఎస్సిలకు గానీ, ఎస్టిలకు గాని , అగ్రవర్ణాలలో పేద వారికి ఇళ్లు లేని వారికి అందరికీ కూడా మేం ఇళ్లు శాంక్షన్ చేయడం జరిగింది. నేను అంటున్నాను ఒక గ్రామం ఇందిరమ్మ గ్రామం, ఒక వార్డు ఇందిరమ్మ వార్డు అయితే, వాటికి సంబంధించిన శాంక్షన్సును ఆన్ లైన్‌లో పెట్టాము. ఎవరికైనా జన్యూన్‌గా మిస్ అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి. లేదా తెచ్చి నాకు ఇచ్చినా సరే, లేదంటే హౌసింగ్ మినిస్టరు గారికి తెచ్చియిచ్చినా సరే మాకు అభ్యంతరం లేదు. మైనారటీలకు అందరికీ దీనిలో అవకాశం ఇవ్వడం జరిగింది. తర తమ భేదాలు మాకు లేవు. ప్రాజెక్టుకు సంబంధించిన భేదం లేదు. కులానికి, మతానికి సంబంధించిన భేదాలు ఎక్కడా లేవు. వారు పేదవారు అవునా కాదా అన్నది మాత్రమే మేము చూస్తున్నాము. ఇదే సాచ్యురేషన్ పాయింట్. ఇంతకు ముందు పెంక్షన్సు కూడా కావాలంటే ఇచ్చాము అన్నారు. అందులో వారు మాట్లాడుతూ మా గ్రామంలో 40 మందికి పెంక్షన్సు మేము ఇస్తున్నాము. ఆ 40 మందిలో ఎవరైనా చచ్చిపోయినట్లైతే ఇస్తామని జన్మభూమి కార్యక్రమం జరుపుతున్నప్పుడు గ్రామాలలో అన్న పరిస్థితులు వున్నాయి. మరి ఇటువంటి ఆలోచన మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారికి అప్పుడు ఎందుకు రాలేదని అడుగుతున్నాను. అప్పుడు ఆదాయం లేదు. ఇప్పుడు ఆదాయాలు వచ్చాయి. ఈ విధంగా ఆదాయాలు రావడానికి మేము కారణం మీరు కాదు. నేను చేసిందే. ప్రతిపక్షనాయకుడు తాను తీసుకున్న లిబరలైజేషన్ చర్యలు, ఎకనమిక్ లిబరలైజేషన్, ఆర్థిక సంస్కరణలు మరి వారు అధికారంలో 5న్న 9 సంవత్సరాలలో వచ్చాయని, వారు చేసిన పనులకు ఈ రోజు ఫలాలు కాంగ్రెసు వారు తింటున్నారని అంటూ, వారు ఒక ఎగ్జాంపులు కూడా చెప్పారు. ఒక మామిడి చెట్టు వేశారట, ఆ చెట్టు కాయలు కాయడానికి 6 లేక 7 సంవత్సరాలు పడుతుందట. అది ఈ రోజు మేం అనుభవిస్తున్నాం అంటున్నారు. (తెలుగుదేశం పార్టీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గారిని ఉద్దేశించి) ప్రసాద్ నేను చాలా డీటెయిల్డుగా చెబుతున్నాను. మీ పార్టీకి సంబంధించిన నాయకుడికి ఏమైనా ఎఫిషియన్సీ ఉంటే ఆయన అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో ఆయన సరళీ కృత ఆర్థిక విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వంలో పెరిగిన ఆదాయం ఎంతవుందో చూసినట్లైతే తెలుస్తుంది. ఆ నాడు రాష్ట్రంలో పెరిగిన ఆదాయం పెరుగుదల కంటే , దేశ సగటు పెరుగుదల ఎక్కువగా ఉంది. ఈ విషయమై మీరు సిగ్గుపడాలి. మీరు ఊరికే మాటలకే గాని,పనులకు పనికి రారు. వారు తనకు తాను అవార్డు ఏదైనా తెచ్చుకోవాల్సిందే. వాళ్లను వెళ్లి వీళ్లను వెళ్లి , కరెప్టు చేసి తాను అవార్డులు, రివార్డులు తెచ్చుకోవాల్సిందే గాని, ప్రజలకు మటుకు రివార్డులు లేవు.

SRI IBRAHIM BIN ABDULLAH MASQUATI: I request the Hon'ble Chief Minister to kindly let us know the number of houses allotted to the minorities.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మస్కతీ గారు మాట్లాడుతూ మైనారటీలకు ఎన్ని ఇళ్లు ఇచ్చారు అని అడిగారు. As on today హౌసింగ్ మినిష్టరు గారికి చెప్పి ఎన్ని అన్న విషయమై తమకు చెప్పించే ఏర్పాటు చేస్తాను.

(అంతరాయం )

వారు సిటీలో ఉన్నారు. పల్లెల గురించి వారికి తెలియదు. పల్లెల నుంచి వచ్చిన వాడిని కాబట్టి మాకు తెలుస్తుంది. కడప జిల్లా చిత్తగొమ్మ మండలం, రాయలపంతులపల్లి గ్రామంలో 42 మంది మైనారటీలకు ఇళ్లను కట్టించడం జరిగింది.

మ.1.30

అధ్యక్షా, మళ్లీ రేపు కూర్చుందాం. పెన్షన్ల విషయం అధ్యక్షా. 49 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. ఇందులో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరం వరకు. ఇచ్చిన పెన్షన్లు మొత్తం నాకు తెలిసినంతవరకు దాదాపు 18 లక్షలు around as on today. దాదాపు 49 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం మేము. ఇందిరమ్మ మొదటి, రెండవ విడత, వచ్చే సంవత్సరం అంటే మరో రెండు మూడు మాసాలలో ఇందిరమ్మ మూడవ విడత కూడా శాంక్షన్ చేస్తాం. అందులో మరో 10, 15 లక్షల మందికి వస్తాయి. ఇందులో ఏ ఒక్కరికి అయిన అవకాశం ఉంటే, వీటికి సంబందించిన సి.డిలు అందరికి అన్ని పార్టీలకు అందిస్తాం. ఎవరైనా ఉంటే, దయచేసి చెప్పండి. we will verify it మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. ఎక్కడైనా కూడా పారదర్శకమైన పరిపాన ఇవ్వాలి. అన్ని రకాలగాను అభివృద్ధి పథంలో ముందుకు పోవాలి. బి.సిలకు గాని, యస్.సిలకు గాని, యస్.టి లకు గాని, మైనారిటీలకు గాని. ఏవక్కరికి కూడా, అవసరమైన ప్రతివక్కరికి కూడా. ప్రభుత్వం సహాయం చేయవలసిన అవసరం వుందనే విషయంలో. ఈ ఇందిరమ్మ అనే కాన్సెప్ట్ వచ్చింది. ఈ కన్సెప్ట్ ప్రకారం, దీనికి సంబందించి సాధారణ అవసరాలు. తప్పనిసరిగా, తీర్చే ప్రయత్నం చేస్తాం. ఇంకా నా ప్రసంగం దీనికి సంబందించి మిగిలినది రేపు కొనసాగిస్తాం.

With regard to the Classical Language గురించి ప్రభుత్వం గట్టిగా ప్రయత్నం చేస్తోంది. నిన్న కూడా నేను శ్రీమతి అంభికా సోని గారితో మాట్లాడినా. ప్రధాన మంత్రిగారికి, అభికాసోనిగారికి ఉత్తరాలు వ్రాసినాను. అంతకుముందు కూడా రెండు, మూడు సార్లు గట్టిగా ప్రయత్నం చేస్తున్నాం. దీనికి సంబందించిన ఫార్మాలిటీస్ అవి కొంత ఆలస్యం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి గురించి సీరియస్‌గా ఆలోచన చేస్తోంది. ఇటువంటి సందర్భంలో మన విధాన పరిషత్తుకి సంబందించిన ఈ తీర్మానం కూడా. కేంద్ర ప్రభుత్వాన్ని ఇంకొంత ఒత్తిడి తీసుకువచ్చి. ఈ పని చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఈ సభను ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానం
## తెలుగును ప్రాచీన మాతృభాషగా గుర్తించడం గురించి

DR. Y.S. RAJASEKHARA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"విశిష్టమైన చరిత్ర గల ప్రాచీన భాషా క్లాసికల్ ల్యాంగ్వేజ్‌గా. రెండువేల సంవత్సరాల శాసన, సాహిత్య, చారిత్రక ఆధారాలు గల భాషగా. తెలుగును గుర్తించాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ. ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనదనే రిజల్యూషన్ ఏర్పాటు చేయడం జరిగింది."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"విశిష్టమైన చరిత్ర గల ప్రాచీన భాషా క్లాసికల్ ల్యాంగ్వేజ్‌గా. రెండువేల సంవత్సరాల శాసన, సాహిత్య, చారిత్రక ఆధారాలు గల భాషగా. తెలుగును గుర్తించాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ. ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనదనే రిజల్యూషన్ ఏర్పాటు చేయడం జరిగింది."

(PAUSE)

The motion was adopted and the Resolution was passed unanimously.

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m..i.e. on Friday, the 22nd February, 2008.

(The House then adjourned at 1-35 to meet again at 10.00 a.m. on Friday, the 22nd February, 2008.)